# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17, అక్టోబర్ 2023 | 16 పేజీలు






జనగర్జన సభలో కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

సభలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి

ప్రజలు పెట్టిన భిక్ష ఈ రాజకీయ పదవి.. బిజెపి ఎన్నికల ప్రచార కమిటీ ఈటల రాజేందర్

# అభివృద్ధిలో శూన్యం.. అవినీతిలో దేశంలోనే మొదటి స్థానం

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఉద్యమ వీరులను, వీర వనితలను కన్న గడ్డ.. రాణి రుద్రమదేవి, కొమురంభీంల ఆశయాలు కనుమరుగైపోయాయి. తెలంగాణ బిడ్డలు త్యాగాలకు వారసులుగా నిలిచారు. గత 10సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో శూన్యమని, కేసిఆర్ ప్రభుత్వ పాలన అవినీతిలో మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పులో కేసిఆర్ కనుమరుగు కానున్నారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కరీం నగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జనగర్జన బహిరంగ సభకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.

2లో..



# నేడు సిఎం ప్రజా ఆశీర్వాద సభ

- గులాబి మయంగా మారిన సిరిసిల్ల
- జనసమీకరణలో పార్టీ శ్రేణులు

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త: జిల్లా కేంద్రం గులాబీ మయంగా మారింది. బిఆర్ఎస్ అధినేత, సిఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం కోసం పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం సిరిసిల్ల పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో నిర్వహిస్తున్న సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.



2లో...

# రూ.2.36 కోట్లు నగదు పట్టివేత

కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు



2లో..

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతరములను నిరోధించుటకు పలు చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు.




# హుజూరాబాద్ గడ్డ.. ఈటల బిజెపి అడ్డా

మొదటి పేజి తురువాయి..

మొదట స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షులు ఈటల రాజేందర్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టారు. అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ చాలా రోజులుగా తెలంగాణ ప్రాంత సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నానని, ఈ రాష్ట్రంలో ప్రజల ఉత్సాహం చూస్తుంటే బిజెపి రేపు రానున్న ఎన్నికలలో అధికారంలో వచ్చేలా అనిపిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ ఆశభావం వ్యక్తం చేసారు. ఇంత గొప్ప రాష్ట్రంలో పుట్టిన మీరందరు ధన్యులు అన్నారు. హుజూరాబాద్ గడ్డపై సోమవారం మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే, బిజెపి ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ తన ఎనిమిదోవ సారి రాజకీయ పోరుకు జనగర్జన సభతో శ్రీకారంచుట్టారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి కిషన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్‌లు మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గం 2021 ఉప ఎన్నికతో రాజకీయాలను ఎంతగానో ప్రభావితం చేసింది. ఈటల రాజేందర్ అనే వ్యక్తి ప్రజా ప్రతినిధి కాదని, ప్రజల ఉద్యమ సైనికుడని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి, రాష్ట్ర రాజధాని ప్రగతి భవన్ కేంద్రంగా పావులు కదిపిన ఎవరు తవ్వుకున్న బొందలో వారే పడ్డారని, ఈటల రాజేందర్ ప్రజల పక్షాన ఆయన పోరుబాట అధికార ప్రభుత్వానికి కోరకరాని కొయ్యగా మారిందని కిషన్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ హుజూరాబాద్ గడ్డ.. ఈటల బిజెపి అడ్డ అని, బిఆర్ఎస్ నేతలకు కల్లు తెరిపించిందని ఆయన అన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ నా ఎమ్మెల్యే పదవి మా అమ్మ, మా నాయిన ఇచ్చినవి కాదని, హుజూరాబాద్ ప్రజలు పెట్టిన బిక్ష అని ఆయన అన్నారు. నన్ను ఓడించడానికి 2018 సాదారణ అసెంబ్లీ ఎన్నికలలోనే ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థికి కోట్లాది రూపాయలు ఇచ్చి ఓడించడానికి కుట్రలు పొందిన, హుజూరాబాద్ ప్రజలు నన్ను వారి కనుసన్నెల్లో కాపాడుకున్నారని, అనాటి నుండి నాపై రాజకీయ కుట్రలు జరిగాయన్నారు. 2018లో సొంత ఎమ్మెల్యే అయిన తన ఇంటిపై ఎన్నికల సమయంలో కేసిఆర్ పోలీసులతో రైడింగ్ చేయించారని, నేను రూపాయలు, మద్యాన్ని నమ్ముకున్న నాయకుడిని కాదని, నా బాధని, దు:ఖాన్ని, నా సంతోషాన్ని పంచుకునే అడ్డ.. ఈ హుజూరాబాద్ గడ్డ అని ఆయన అన్నారు. ఈరోజు ఎన్నికలలో అధికార పార్టీ నుండి నిలబడుతున్న అభ్యర్థులు సంక్షేమ పథకాలు కావాలని అడుగుతే బిఆర్ఎస్ పార్టీలో చేరాలని, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఏ బిడ్డ ఇది నీ అబ్బ జాగిరి కాదు.. ప్రజల సొమ్ము ప్రజలకే చెందుతుందని అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోవడానికి దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన, అవి అమలు చేసి ప్రజలకు అందజేస్తే నేను సంతోషపడేవాడిని, ప్రజలను మభ్యపెట్టడం, మాట తప్పడం, బిఆర్ఎస్ నేతలకే చెల్లుతుందన్నారు. నా వెంట నాయకులు లేరు. చరిత్ర నిర్మాతలైన ప్రజలు నా వెంట ఉన్నారని ఈటల అన్నారు. ప్రధాని నరేం ద్ర మోడి మాట ఇస్తే తప్పడని, తెలంగాణలో విశ్వాసం కొల్పోయిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఈటల అన్నారు. బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకువస్తే, తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు జరిపిస్తాం.. ఎకరాన తొమ్మిది వేలు అందిస్తాం. కౌలు రైతు గురించి ప్రత్యామ్నాయం ఏర్పాటు



చేస్తాం.. రైతుభీమాలాంటి పథకం ఇంటి ఇంటికి ఇద్దరికి అందిస్తామన్నారు. దేశంలో చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు తెలిపిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని గుర్తు చేసారు. 2007వ సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని ఆనాడు రాజ్‌నాథాసింగ్ తీర్మాణం చేసారని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. ఆనాడు గుజరాత్ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న నరేంద్రమోడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తాను అనుకూలమని కేసిఆర్ స్వయంగా మోడి చెప్పారని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. తెలంగాణ చిన్నమ్మగా పిలువబడే సుష్మస్వరాజ్ పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ కోసం కొట్లాడింది. ఆత్మహత్యలు వద్దు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూడాలని కోరారు. 165మంది పార్లమెంట్ సభ్యులతో ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డదని ఈటల రాజేందర్ అన్నారు. 2004 నుండి ఇప్పటి వరకు ఏడు సార్లు మీ అందరి ఆశీస్సులతో మీ వాకిళ్లలో కదలాడే బిడ్డగా నన్ను గెలిపించారని ఈటల గుర్తు చేసారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అన్న చోటనే రాష్ట్ర మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా లక్ష కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిన బిడ్డను నేను. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల కోసం తిరిగిన వ్యక్తినేను. ఇందిరాపార్కు ఉద్యమాలకు గడ్డ.. 39 మంది ఆర్టిసీ కార్మికులు చనిపోతే వారికి అండగా నిలిచిన వ్యక్తి నేను. ఈటల రాజేందర్ అనే వ్యక్తి చాయి చాపి అడుక్కోడని, ప్రజల తరుపున హక్కుదారుడని ఆయన అన్నారు. దేశంలోనే తెలంగాణ 1 నిజమైతే 15శాతం ఉన్న దళితులకు దళితబంధు పథకం ఎందుకు నెరవేర్చడం లేదని ఈటల సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజల విశ్వాసం కోల్పోయిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ రేపు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వస్తుందని మీ అందరికి సొంతింటి కళ నేనే పూర్తి చేస్తానని, ఇంటింటికి ఇద్దరికి పెన్షన్ వచ్చే విధంగా బిజెపి ఆలోచనలు చేస్తుందని ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండు సంవత్సరాలుగా జరిగిన ఆరచకాలు, అక్రమాలపై బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రంరాజు సురేందర్‌రాజు, చెల్పూర్ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్‌లు సభకు హజరైన జనానికి నిజాలను వెల్లడించారు. అంతకుముందే కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఈటల రాజేందర్, ఆయన సతీమణి ఈటల జమున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపెల్లి మోహన్, ధర్మారావు, తుల ఉమ, పద్మారావు, ప్రేమేందర్‌రెడ్డిలతో పాటు బిజెపి అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలతో పాటు 40వేల మందికి పైగా నియోజకవర్గ ప్రజలు హజరైయ్యారు.

## నేడు సిఎం ప్రజా ఆశీర్వాద సభ

మొదటి పేజి తురువాయి..

సిఎం సభకు సిరిసిల్ల నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలను తరలించేందుకు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ బహిరంగ సభకు తరలి రావాలని కోరుతున్నారు. మహిళలు వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ బొట్టు పెడుతూ సభకు రావాలని కోరుతున్నారు. సిఎం సభ నేపథ్యంలో సిరిసిల్ల పట్టణం మొత్తం గులాబి మయంగా మారింది. పెద్ద పెద్ద హోర్డింగ్‌లు, ప్లెక్సీలు సిఎంకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంబించారు. అనంతరం వేమువాడలో పర్యటించి నాయకులతో చర్చించారు. సభ నేపథ్యంలో మంత్రి కెటిఆర్ కొత్తగా ప్రారంబించిన కార్యాలయంలో బస చేయనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో జనాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మొదటి బైపాస్ రోడ్డులో బహిరంగ సభ కోసం వేదికను సిద్దం చేశారు. సభ కోసం గత మూడు రోజులుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.



## రూ.2.36కోట్లు నగదు పట్టివేత

మొదటి పేజి తురువాయి..

అందులో భాగంగా సోమవారం జిల్లాలోని కరీంనగర్ పట్టణ డివిజన్‌లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు వాహన తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఫ్రైటర్ సెఫ్ ఫర్డ్ వ్యాన్ నెంబర్ టీఎస్ 09 యుడీ 5198 వాహనం నందు సరైన పూర్తి ఆధారాలు లేని రూ.2,36,48,494(రెండు కోట్ల ముప్పై ఆరు లక్షల నలబై ఎనిమిది వేల నాలుగు వందల తొంభైనాలుగు రూపాయలు) డబ్బు పట్టుకుని, ఎన్నికల నియమావళి ప్రకారం స్వాధీన పరుచుకున్నామని, వెంటనే స్థానిక రిటర్నింగ్ అధికారి, ఆదాయ పన్నుశాఖ వారికి సమచారామందించామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం రిటర్నింగ్ అధికారి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా పట్టుబడ్డ నగదు మొత్తం రూ.2,84,452 అని తెలిపారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. పెద్ద మొత్తంలో నగదు పట్టుకోవడంలో కృషి చేసిన ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌రావు, ఎస్ఐ చీనా నాయక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, కానిస్టేబుల్ రవీందర్, మల్లయ్యలను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి(ఆర్డిఓ) కె.మహేశ్వర్, ఏసీపీ టౌన్ నరేందర్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.రాంచందర్‌రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## స్వాగతం అదిరింది...
# సంబరాలు నింపింది

- మంత్రి కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు





**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ-సిరిసిల్ల ప్రధాన రహదారిలోని నంది కమాన్ చౌరస్తా సోమవారం గులాబీ జెండాలతో నిండిపోయింది. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోలాహలం, కార్యకర్తల సంబురాలతో పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. వేములవాడలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి మంత్రి కెటిఆర్ వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని అర్బన్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. టపాసులు పేల్చి, డీజె స్టెప్పులకు డ్యాన్సులు చేస్తూ యువకులు కోలాహలం మధ్య మంత్రి కెటిఆర్‌కు అదిరిపోయే స్వాగతం లభించింది. అనంతరం వందలాది బైకులతో చల్మెడ నివాసం వరకు భారీ ర్యాలీగా తరలి వచ్చి కెటిఆర్‌కు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కెటిఆర్ నియోజక వర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో సుమారు 6గంటల పాటు విడివిడిగా సమావేశం ఏర్పాటు చేసి సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, రాబోయే రోజుల్లో ఎలా ముందుకు వెళ్లాలి, చల్మెడ గెలుపు కోసం ఎలా పని చేయాలి వంటి పలు అంశాలపై పార్టీ ముఖ్య నాయకులకు, ప్రజాప్రతినిధులకు కెటిఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పి చైర్ పర్సన్ అరుణ, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావులతోపాటు నియోజక వర్గంలోని ఆయా మండలాల జడ్పిటిసిలు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సెస్ డైరెక్టర్లు, ఎంసి ఫ్యాక్స్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్లు, డైరెక్టర్లు, జిల్లా, మండల స్థాయి, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులున్నారు.

## మాజీ జెడ్పీటీసీకి పరామర్శ

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసి గంట వెంకట రమణారెడ్డి తండ్రి మోహన్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందాడు. వారి కుటుంబాన్ని రామగిరి బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సంధర్భంగా మోహన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకోని తమ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ సెంటినరికాలని పట్టణ అద్యక్షుడు భాస్కర్, బీసీసెల్ మండల అద్యక్షుడు బుద్దె ఉదెయ్ నాయకులు మల్లేష్, అనిల్, రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.



# దాసరి మనోహర్ రెడ్డి గెలుపు కొరకు తనయుడు ప్రశాంత్ రెడ్డి ప్రచారం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యే తనయుడు ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత తొమ్మిది సంవత్సరాలుగా దాసరి మనోహర్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసి గెలిపించాలని వారన్నారు. మేము సైతం అంటూ ముందుకు వస్తున్న ప్రజలు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కొడుకు ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించి పెద్దపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేయగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ వచ్చాక ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేలా పాలన అందించారన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయంలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశాడని, ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని, బిఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో మూడోసారి ఆశీర్వదించి గులాబీ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కావటి రాజు, యూత్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, యూత్ అధ్యక్షులు పూసల సుమన్, అంబాల కళ్యాణ్, తిప్పరపు ప్రశాంత్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కష్టపడితే కాంగ్రెస్ పార్టీదే విజయం

- పార్టీ గ్యారెంటీ పథకాలను గడపగడపకు వివరించాలి
- ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్

చందుర్తి, ప్రభాతవార్త.





కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలు పూర్తి స్థాయిలో కష్టపడితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు వివరించాలని ఎఐసిసి సెక్రెటరీ, కరీంనగర్ పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో పెరుక కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కార్యకర్తలతో సోమ వారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసు కొని ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. 45 రోజులు నిద్రాహారాలు మాని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఇక్కడ పని చేసిన ఎమ్మెల్యే రమేష్ బాబు విదేశీయుడని, మళ్లీ కరీంనగర్ వాసికి బిఆర్ఎస్ టికెట్ ఇచ్చిందని అన్నారు. అలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపొందించిందని అన్నారు. మహిళలకు 500కు సిలిండర్, గృహలక్ష్మి కింద ఇంటి నిర్మాణానికి 5లక్షలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, యువ వికాసం కింద యువతులకు చేయూత తదితర పథకాలు ఉన్నాయని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, క్వింటాల్‌కు అదనంగా 500 బోనస్, రెండు లక్షల రుణ మాఫీ, రైతు బంధు కింద ఏటా 15వేలు ఇవ్వడం జరుగుతుందని, ఈ పథకాలను గడప గడపకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, నియంత పాలన కొనసాగుతుందని, దీన్ని అంతమొందించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యకర్తలు అంకిత భావంతో పని చేసి తన విజయానికి కృషి చేయాలని అన్నారు. కార్యకర్తలే తనకు కొండంత అండ అని అన్నారు. నాలుగు గంటల పాటు బూత్ స్థాయి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, పులి రేణుక, సత్యం, వనజ దేవస్వామి, సింగల్ విండో మాజీ చైర్మన్లు అంచ రామిరెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, నాయకులు గొట్టె ప్రభాకర్, ధర్మపురి శ్రీనివాస్, బొజ్జ మల్లేశం, బాణాల రవీందర్ రెడ్డి, న్యాత నవీన్, దూది శ్రీనివాస్ రెడ్డి, సాగరం వెంకటస్వామి, బొల్లిపల్లి నాగయ్య, అరుణ తేజ చారి, ముస్కు పద్మతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగల్ విండో వైస్ చైర్మన్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ సోమవారం కాంగ్రెస్ పార్టీ చేరారు. చందుర్తి మండల కేంద్రంలో జరిగిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మోహన్ డిసిసి అధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మర్రిగడ్డ మాజీ ఎంపిటిసి సభ్యులు పుల్లూరి తిరుపతి కూడా పార్టీలో చేరగా, ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఇది ఇలా ఉండగా, మరికొంత మంది బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టె ప్రభాకర్, దూది శ్రీనివాస్ రెడ్డి, సంతపురి బాలు, ఇందూరి మధు, లద్దూ తదితరులున్నారు.

# వసుంధర జూనియర్, డిగ్రీ కళాశాలల్లో బతుకమ్మ సంబరాలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని వసుంధర జూనియర్, డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ, సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మన తెలంగాణ పూజల పండగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం సంతోషంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ ఆట పాటలతో విద్యార్థులు కోలాటాలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో వసుంధర కళాశాల యాజమాననయ కుడిక్యాల జమున రాజమౌళి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. రాజేంద్ర ప్రసాద్ నిరత్కర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి. ప్రేమలత, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# కమలాపూర్ బస్టాండ్ లో వ్యక్తి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ ఆవరణలో బజార్ అనే వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. మృతుడికి సంబంధీకులు ఎవరు లేకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది దహన సంస్కారాలు నిర్వహించారు.

# యువకుడు ఆత్మహత్య

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన అంతెల్లుల రాకేష్ (22),గత కొన్ని రోజులుగా ఒక అమ్మాయితో ప్రేమ వ్యవహారం నడిపిస్తున్నాడు.అయితే ఆ అమ్మాయి కొన్ని రోజులుగా మాట్లాడడం లేదని,పెళ్లికి ఒప్పుకోవడం లేదని మనస్థాపానికి గురై నేను బతికి ఉండి ఏం లాభం చనిపోతా అని బాధపడుతూ ఈ నెల 16న సోమవారం ఉదయం 6 గంటలకు తన ఇంటిలోని దూలానికి ఉరివేసుకొన్నాడని అతని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గొల్లపల్లి ఎస్సై నరేష్ దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రహ్మచారిణి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

ధర్మపురి,ప్రభాతవార్త :



దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి మహా సంకల్పం,గణపతి పూజ,స్వస్తి పుణ్యాహ వాచనం,కలశ స్థాపన పూజలు నిర్వహించారు.అలాగే కుంకుమార్చన, మంత్రపుష్పం,హారతి తదితర పూజ నిర్వహించారు.నవరాత్రోత్సవాల్లో రెండవ రోజు అమ్మవారు బ్రహ్మచారిణి రూపంలో దర్శనమివ్వగా,భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 250 సీసాల దేశీదారు మద్యాన్ని పట్టుకున్న కాగజ్‌నగర్ పోలీసులు

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం కాగజ్‌నగర్ టౌన్ సీఐ బుద్దేస్వామి ఆధ్వర్యంలో ఎస్ఐ కళ్యాణ్, శ్రీకాంత్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మహారాష్ట్ర బల్లార్షకు చెందిన గణేష్ నర్సింగ్ భోగవార్ అనే వ్యక్తి వద్ద 250 సీసాల దేశీదారు మద్యాన్ని స్వాధీన పరుచుకోవడం జరిగిందని సీఐ పేర్కొన్నారు. సీజ్ చేసిన మద్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో సీఐ మాట్లాడుతూ దేశీదారు, గుడుంబా అమ్మినా, అక్రమ రవాణాకు పాల్పడినా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే మట్కా, జూదం, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లు ఆడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉత్తర తెలంగాణ నుండే బీజేపీ జైత్రయాత్ర

**రహస్య ఓటింగ్ పెడితే ఎమ్మెల్యేలు హరీష్‌కు ఓటు వేస్తారు**

**4దశాబ్ధాల కల నెరవేర్చిన గొప్ప నేత పీయం నరేంద్రమోదీ**

కోరుట్ల, ప్రభాతవార్త

ఉత్తర తెలంగాణ నుండే బీజేపీ జైత్రయాత్ర మొదలౌతుందని, ఇందూరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7నియోజకవర్గాలో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. పసుపు బోర్డు 4 దశాబ్ధాల కల నెరవేర్చిన గొప్ప నేత పీయం ప్రధాన మంత్రి నరేంద్రమోదీయని, క్యాబినేట్‌లో ప్రవేశపెట్టి 16వందల ఎక్స్ పోర్ట్‌ను 2030వరకు 8వేల 4వందల కోట్ల వరకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో బూత్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు బోర్డు ద్వారా నాణ్యమైన విత్తనాలు, భూ పరీక్షలు, మందులు కొట్టే విధానంపై రైతులకు స్పష్టత కల్పిస్తారన్నారు. అసలు సిసలైన రైతు రాజ్యాన్ని నరేంద్ర మోదీ చూపిస్తాడని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకే ఓటు చేయాలన్నారు. ప్రకటించిన పసుపు బోర్డు అమలులోకి రావాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. మామిడి, పసుపు పంట కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏం చేశారో, ఆ రైతులకు ఎం చేశారన్నారు.



ఎమె ్మల్సీ కవిత 5ఏళ్లు ఎంపీగా ఉండి ఒక్క టార్పలిన్ ఇస్తే, తాను 4ఏళ్లలో 15వేల టార్పలిన్స్ ఇచ్చామని, బాయిలర్స్, పాలిచర్స్ 7 ఇస్తే తాము 4వందల నుండి 5వందల వరకు ఇచ్చామన్నారు. ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి ఎమె ్మ ల్యేగా మంత్రిగా పనిచేసినా మామిడి, పసుపు, చెరుకు రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. దేశంలో మూతపడిన చెరుకు ఫ్యాక్టరీలు తెరిపించిన ఘనత బీజేపీదేనన్నారు. నరేంద్ర మోదీని మాటలంటే కేటీఆర్‌ను ఫుట్‌బాల్ ఆడుతామని, ఎమె ్మల్సీ కవితను చెప్పుతో కొడుతానని అనడం సరికాదని, కేటీఆర్‌ను, కవితను నా బూట్ కింద నిలిపేతామన్నారు. 2014, 2018 మెనిఫెస్టో ప్రకటించిన అమలు చేయడం చేతకాదని, మరోమారు మెనిఫెస్టోతో ప్రజలు మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథల ద్వారా ఎన్నో లక్షల కోట్లు తిన్నారన్నారు. బీఆర్ఎస్ ఎమె ్మల్యేలతో సిక్రెట్ బ్యాలెట్ పెట్టి ఓటింగ్ వేస్తే కేటీఆర్ కన్నా హరీష్‌రావుకే ఎక్కువ ఓటింగ్ వస్తాయన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి మాజీ జడ్పీటీసీ బండ్ల సరోజన, మాజీ ఉప సర్పంచ్ ఏలేటి లింగారెడ్డి, పద్మశాలీ, బీసీ యువజన సంఘ మండలాధ్యక్షుడు పొట్టవత్తిని నరేష్‌లు బీజేపీలో చేరగా వారి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమె ్మల్సీ రామ్‌సిండే, జిల్లా అధ్యక్షుడు మోరపలి ్ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, సాంబారి ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ జెఎన్.సునీత, కార్యదర్శి యాదగిరి బాబు, చిట్నేని రఘు, పట్టణ, మండలాధ్యక్షులు దాసరి రాజశేఖర్, పంచరి విజయ్, అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు, కార్యదర్శి పీసరి నర్స య్య, కౌన్సి లర్ మాడవేని నరేష్, సర్పంచ్ తుక్కారాంగౌడ్, నాయకులు సుదవేని మహేష్, రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, బింగి వెంకటేష్, ధనుంజయ్, రంజిత్, రమేష్, సాయిచంద్‌లతో పాటూ ముఖ్యనాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింట్ పోటీల్లో కోరుట్ల యువకుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



బెంగళూర్ నగరంలో అక్టోబర్ 12నుండి 15వరకు జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింట్ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన జాతీయ స్థాయి జూనియర్ పవర్ లిఫ్టింట్ పోటీల్లో కోరుట్ల మండల యువకులు ప్రతిభ కనబర్చారు. కోరుట్లకు చెందిన ఠాకూర్ పృథ్వీరాజ్‌సింగ్, 67.5కెజీ కేటగిరిలో బెంచ్ ప్రెస్స్‌లో వెండి పతకం, అయిలాపూర్‌కు చందిన గౌరు సాయి చైతన్య 75కేజీ కేటగిరి బెంచ్ ప్రెస్‌లో వెండిపతకాలు సాధించారు. ఈ విజయంలో తల్లిదండ్రులు, స్నేహితుల ప్రోత్సా హం ఉందని యువకులు తెలిపారు.

## చంద్రప్రభ వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో స్వామి వారు స్థానిక అష్టలక్ష్మి ఆలయంలో స్వామి వారు చంద్రప్రభ వాహనాలపై ఊరేగారు. స్వామి వారు రథయాత్రకు పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పుర వీధుల గుండా మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్స య్య, ఆలయ నిర్వాహకులు ఎలిశెట్టి భూమారెడ్డి, అంజయ్యగౌడ్, గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, మహేష్, వెంకట్రాములు, సురేష్, చిలుక గంగాధర్, రమేష్, కిరణ్, సతీష్, భూమయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

## మాస్ట్రో పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మాస్ట్రో హైస్కూల్‌లో బతుకమ్మ పండుగ వేడుకలను ఉత్సా హంగా జరుపుకున్నారు. బతుకమ్మ విశిష్టత తెలిపే పాఠశాలతో పాఠశాల ఉపాధ్యాయుల బృందం పిల్లలతో కలిసి పాడుతూ చప్పట్లతో బతుకమ్మ ఆటలాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సి పాల్ ఆకుల రంజిత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టో అన్ని వర్గాలకు మేలు

కథలాపూర్, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో బడుగు, బలహీన వర్గాలు, రైతులు, మహిళలు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలురకంగా ఉందని రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోడేటి పాల్ అన్నారు. ఈ మేనిఫెస్టో ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్లానింగ్ కమిటీ చైర్మెన్ బోయినిపల్లి వినోద్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

# కోరుట్ల వార్త



## బీ-ఫామ్ అందుకున్న సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా కల్వకుంట్ల సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పార్టీ బీ-ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ తనపై నమ్మకం ఉంచి పార్టీ బీ-ఫామ్ అందజేశారని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ శాసన సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారన్నారు. అనం తరం సీయం కేసీఆర్ ఆశీస్సులు అందజేశారు.

## త్రిశక్తి ఆలయంలో తులాబారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాతాలయంలో భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దుర్గమ్మకు సోమవారం ముల్క వెంకటేశం -హరిణి దంపతులు కుమార్తెకు బంగారంతో తులాబారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవదుర్గా మండలి గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, అధ్యక్ష, కోశాధికారులు కటుకం గణేష్, అడువాల ప్రభాకర్, సభ్యులు గంగారాం, సత్యనారాయణ, రమేష్, అర్చకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

కోరుట్ల, ప్రభాతవార్త



అమలు కానీ హామీలు ఇచ్చి మరో సారి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని తెలంగాణ చేనేత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పులి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10ఏండ్లు గడుస్తున్నా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. రూ. 4వందలకు గ్యాస్ సిలేండర్, వికలాంగులకు రూ. 6వేల పెన్షన్‌లు ఇస్తామని సాధ్యం కానీ హామీలు ఇవ్వడం, వ్యవసాయానికి పెద్దపీట ఎందుకు వేయలేదన్నారు. దళిత బందు నిరంతరం ప్రక్రియ ఉన్న కేసీఆర్ హుజురాబాద్ ఎన్నికల్లో అమల్లోకి వచ్చిన దళితబందు ఎన్నిక దళిత కుటుంబాలకు 10లక్షలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో నాయకులు చిలివేరి రవి, రాజరెడ్డి, రత్నానాయక్, భీమయ్య, కొమురయ్య, మల్లేష్, నర్స య్య, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం...ఆదరించండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

**-కాంగ్రెస్‌కు పట్టం కట్టండి**
**-29వ వార్డులో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం**



ఇంటింటా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. కాంగ్రెస్‌కే మా ఓటు అంటూ కాంగ్రెస్ నాయకులకు అభయం ఇస్తున్నారు. సిఎం కెసిఆర్ పాలన పట్ల ప్రజలు తమ వ్యతిరేకతను ప్రదర్శిస్తూ, బహిరంగంగా కాంగ్రెస్‌కు తమ మద్దతు ప్రకటిస్తూ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, అన్నివర్గాల సంక్షేమానికి తోడ్పాటు అందించేవిగా ఉన్నాయని, ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకుంటే సిఎం కెసిఆర్ ఉద్యమ ఆకాంక్షలను మరిచిపోయారు. గడిచిన పదేళ్లలో నిరుద్యోగుల కోసం కనీసం ఉద్యోగాల భర్తీ చేపట్టకపోవడంతో పాటు స్వయం ఉపాధి పథకాలు కూడా అమలు చేయకుండా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. నాలుగు న్నరేళ్లుగా బిసి యాక్షన్ ప్లాన్ నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీన వర్గాలకు స్వయం ఉపాధి పథకం కల్పించకుండా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిసిబంధు అంటూ హడావిడి చేశారు. ముదిరాజ్‌లను, బిసిడి నుండి బిసిఏలో చేర్చితే మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని వైఎస్సార్ బిసిఏలో చేర్చి, అమలు చేయగా, తదనంతరం కోర్టు జోక్యంతో నిలిచిపోయిందని కనీసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం శాసనసభలో తాను చర్చించినా, ప్రభుత్వం కనీసం ముదిరాజ్‌లను బిసిఏలో చేర్చేందుకు చొరవ కూడా చూపలేదని విమర్శించారు. తైబజార్ చిట్టీరద్దు చేయించి, చిరు వ్యాపారులకు అండగా నిలుస్తా ఇల్లులేని నిరుపేదలకు అర్హత ప్రాతిపదికన ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. కళ్యాణలక్ష్మితో పాటు నవ వధువుకు తులం బంగారం పెడుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌ను ఆదరించి ఓటు వేయాలని, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించగా మా ఓటు మీకే అంటూ ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది.

# తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అవినీతి

**-ప్రభుత్వం అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయగలదా..?**
**-రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాబోతుంది.**
**-ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం**
**-మోడీ సైన్యంలో మనమంతా సైనికులం**
**-నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



9 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అవినీతిమయమైందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పట్టణంలో సుమంగళి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం విస్తృత స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, మహారాష్ట్ర పూణేకు చెందిన ఎమ్మెల్సీ మాజీ మంత్రి శ్రీరామ్‌షిండే, బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో ఎంపి అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల స్కాముల్లో సీనియర్ కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎందుకు మాట్లాడడం లేదని, ఆయన కూడా మరో మల్లారెడ్డిగా మారుతుండని అన్నారు. తెలంగాణ సొమ్మును కొల్లగొట్టిన ఎమ్మెల్సీ కవిత బీహార్ జైలుకు వెళ్లడం పక్కా అని అన్నాడు. బిజెపి అధికారంలోకి వస్తే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని అన్నారు. దళారీ వ్యవస్థను పెంచింది కాంగ్రెస్ పార్టీయే అని, ఆ పాపం కొట్టి తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ సచ్చిపోయిందన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోలో గల్ఫ్ బోర్డు ఊసే లేదన్నారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు మోసం చేస్తే బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు మోసం చేసిందన్నారు. వరి, చెరుకు, మామిడి రైతులను నిండా ముంచింది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలేనన్నారు.

### ముందు కెటిఆర్‌ను చెప్పుతో కొట్టాలి

వ్యవసాయం కోసం ఉచిత ఎరువులు ఇస్తానని హామీ ఇచ్చిన మీ అయ్య మాట ఎక్కడ పోయిందని అన్నారు. మోడీ సర్కార్ ఎరువులపై ఎకరాకు 24వేల సబ్సిడీ ఇస్తున్నారన్నారు. గత పది ఏండ్లలో కెసిఆర్ సర్కార్ పంట నష్టంకు ఒక్క రూపాయి అయినా ఇచ్చిండా అని ప్రశ్నించారు. నీళ్ల, నిధులు, నియామకాలు కెసిఆర్ కుటుంబానికి పోతే తప్పతాళు తెలంగాణ వాళ్లకు దక్కిందన్నారు. కెటిఆర్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తుండు, మీ అయ్యకు నోరు పడిపోయిందా ఎందుకు మాట్లాడడం లేదని విమర్శించారు. డిసెంబర్‌లో బిజెపి పార్టీ ఎమ్మెల్యే సిఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎంటో నాకంటే ఎక్కువ తెలుసా రేవంత్‌రెడ్డికి అని అన్నారు. బిఆర్ఎస్ ఓడితే కల్వకుంట్ల ఫ్యామిలీలోని నలుగురు నాలుగు దిక్కులకు పోతారన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం నరేంద్రమోడీ సర్కార్ రావాలన్నారు. నూకపల్లిలో డబుల్‌భెడ్‌రూం ఇండ్లలో 40 శాతం ముస్లింలకే కేటాయించారని, ఈ డబుల్ బెడ్‌రూం ఇండ్లలోనూ ముస్లింలను మినహాయించి హిందువుల వద్ద వసూళ్లకు పాల్పడ్డారన్నారు. గల్ఫ్ బాధితులందరూ సిరిసిల్లలో నామినేషన్లు వేయిండ్రి కెటిఆర్‌కు మస్తీ వంచాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన టిఆర్ఎస్‌కు ఓటు వేసిన సిఎం అయ్యేది కెసిఆర్‌ఏ నని అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ఎమ్మెల్సీ రామ్‌షిండే మాట్లాడుతూ బిజెపి సంక్షేమ అభివృద్ధి పథకాలు కార్యక్రమాలు అన్నిటిని ప్రజలకు పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ప్రతి గడపగడపకు బిజెపి నినాదం తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక్కో బిజెపి కార్యకర్త వెయ్యి మంది బిఆర్ఎస్ నాయకులకు సమానం. ఒక్కొక్క కార్యకర్త ఒక్కొక్క సైన్యం, మోడీ సైన్యంలో మనమంతా సైనికులం అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వారి అభివృద్ధికి నిదర్శనంగా శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రశ్నించారు. ఈ ధర్మయుద్ధంలో విజయకేతనం ఎగురవేస్తామని గెలిచి తీరతామంటూ హితవు పలికారు. మోడీ సైన్యంలో అరవింద్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అరాచకాక్రమాలకు, చరమగీతం పాడితీరుతామని అన్నారు. ఎన్నికల ఫలితాల తెల్లారి బిఆర్ఎస్ నాయకుల తలరాతలు బట్టబయలు అవుతాయని ఎద్దేవా చేశారు. రాబోయేది రామరాజ్యం అంటూ పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్మోహన్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, జిల్లా కోశాధికారి సంకట దశరథరెడ్డి, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు శక్తికేంద్ర ఇంచార్జీలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డా.భూపతి రజనీదేవి పర్యవేక్షణలో పరిశోధన ప్రతిపాదన పత్రం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

డా.భూపతి రజనీదేవి పర్యవేక్షణలో సోమవారం పరిశోధన ప్రతిపాదన పత్రం మౌంట్ అబు రాజస్థాన్‌లో గల ప్రముఖ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మ కుమారి ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ అకాడమిక్ రీసెర్చ్ యోగిక్ సైన్స్, ఎడ్యుకేషన్ వింగ్‌నకు అట్ల శ్రీనివాస్‌రెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.భూపతి రజనీదేవి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పరిశోధనల పట్ల యువత ఆసక్తితో ముందుకు రావాలని అన్నారు. డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులలో ధ్యానం యొక్క ప్రాముఖ్యత, తల్లిదండ్రుల పెంపకంలో శైలి, భావోద్వేగ మేధస్సుపై విశ్లేషణాత్మక అధ్యయనం అనే శీర్షికతో పరిశోధన ప్రతిపాదన పత్రంను తయారు చేయడం జరిగింది. దీనిపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని సేకరించి, విశ్లేషణాత్మక పరిశోధన చేయనున్నట్లు ఈ పరిశోధన భవిష్యత్తు తరానికి దిక్సూచి వలె పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమార్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## బ్రహ్మచారిని దేవిగా అమ్మవారి దర్శనం

**అమ్మవారిని గాజులతో అలంకరణ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి దుర్గాదేవి 2వ రోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం బ్రహ్మచారిని దేవిగా అమ్మవారిని ప్రత్యేకంగా అలం కరించి భక్తులకు దర్శనమి చ్చారు. సాయంత్రం అమ్మవారు గాజుల అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్య పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలతో ప్రారంభం కాగా, సాయంత్రం నిత్యపూజ, గాజుల అలంకరణ మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేవి శరన్నవరాత్రోత్స వాలలో భాగంగా అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మద్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, పద్మశాలి సేవా సంఘం నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రవళిక ఆత్మహత్యను తప్పుదారి పట్టించడం బాధాకరం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు నియామకాల విషయంలో పూర్తిగా విఫలమైందని బిఎస్పీ పార్టీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి నక్క విజయ్ కుమార్ ఆరోపించారు. సోమవారం ఎండపల్లి మండల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షలు వాయిదా పడడంతో తీవ్ర మనస్థాపానికి గురైన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని బిక్కాజిపెల్లి గ్రామానికి చెందిన మర్రి ప్రవళిక ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమేకాగా ఆమె ఆత్మహత్యకు గల కారణాలను ప్రభుత్వం వక్రీకరించి, తప్పుదారి పట్టించడం అత్యంత హేయమైన చర్య అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1200 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, సాధించుకున్న తెలంగాణలో సైతం విద్యార్థులు నిరుద్యోగ సమస్యతో ఆత్మ చేసుకోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిసిపితో పాటు బాధ్యత గల మంత్రి పదవిలో ఉండి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న కెటిఆర్ అసలు మర్రి ప్రవళిక గ్రూప్స్ పరీక్షలకు ధరఖాస్తు కూడా చేయలేదని పేర్కొనడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కూతురు ఆత్మహత్య చేసుకున్న బాధలో ఆమె కుటుంబం క్షోభిస్తుంటే ప్రభుత్వం మాత్రం ఆమె ప్రేమ విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకుందని పేర్కొనడం మృతురాలి కుటుంబాన్ని మరింత ఆత్మక్షోభకు గురి చేసినట్టేనని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల పార్టీఅధ్యక్షుడు తడగొండ కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షులు కుశునపెల్లి శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు షాహీనా బేగం, కొత్తూరి మనీష, పెగడపల్లి మండల అధ్యక్షులు నక్క గంగాధర్, ధర్మారం మండల అధ్యక్షులు అనిల్‌ముదిరాజ్, నాయకులు చెన్న శ్రీనివాస్, కొత్తూరి శంకర్, సాయి కుమార్, బిరుదుల స్వామి, నరేష్, రవి, శైలేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎన్నికల మెనిఫెస్టో సర్కార్ వారి పాటలా మారింది

**మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ఎన్నికల మెనిఫెస్టో సర్కార్ వారి పాటలా మారిందని రాష్ట్ర కాంగ్రెస్ బిసి మహిళ లీడర్, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క తెలిపారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న 6 గ్యారెంటీలను కాపీ కొట్టిన సిఎం కెసిఆర్, తన 9సంవత్సరాల పాలనలో చేయలేనిది ఇప్పుడు చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మెనిఫెస్టోలో రూ.500కు గ్యాస్ సిలిండర్ ఇస్తామంటే...తాము రూ.400లకే ఇస్తామని, రైతు బంధు రూ.15వేలు ఇస్తామంటే...తాము రూ.16వేలు ప్రకటించడం చూస్తే సర్కార్ వారి పాటను తలపిస్తుందని హేళన చేశారు. సిఎం కెసిఆర్ తన 9సం.ల పాలనలో రూపొందించిన మెనిఫెస్టోలో ఇంతవరకు ఏ వాగ్దానా లను చిత్తశుద్ధితో అమలు చేశారో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. ఆయన తాగిన సోయిలో విడుదల చేసే మెనిఫెస్టోలు తెలంగాణాలోని గ్రామీణ ప్రాంతాల్లో తుపాకి రాముని తలపించేలా ఉన్నాయని అపహాస్యం చేశారు. సిఎం చెప్పే మాటలకు చేసే పనులకు



పొంతనే ఉండదన్నారు. ఏజెంట్ వృత్తి నుండి రాజకీయాల్లోకి వచ్చిన వారికి చీటింగ్ చేసి ప్రజలను మోసం చేయడమే విధానం తప్ప, పాలనలో పారద ర్శకత పాటించడం వారితో సాధ్యమయ్యే పని కాదని ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీ హామీ లను కెసిఆర్ కాపీ కొట్టి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాలనకు గడువు ముగియడంతో ఇక కెసిఆర్ పర్మినెంట్‌గా ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవ డమే బెటర్ అని ఎద్దేవా చేశారు.

## బాధిత కుటుంబాలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సోమవారం పర్యటించి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా మండలంలోని గుం డంపల్లి గ్రామా నికి చెందిన గుర్రాల భువనే శ్వర్, నూతిపెల్లి వెంకటేశ్లు మృతి చెందగా వారి ఇళ్ళకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన అంది శ్రీనివాస్ భార్య ఇటీవల మృతి చెందగా శ్రీనివాస్‌ను వరామర్శించారు. అలాగే గొర్రెపల్లి గ్రామంలో గడ్డం నర్సయ్య ఇటీవల మృతి చెందగా వారిని పరామర్శించారు. అలాగే మండల కేంద్రమైన మల్లాపూర్‌కు చెందిన నోముల నర్సారెడ్డి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సుంకెటి నారాయణ, సోమయ్య, నూతిపెల్లి రాజం, ఎర్ర భూమయ్య, కోటగిరి ఆనంద్‌గౌడ్, కుమ్మరి నరేష్, లింగాల భూమయ్య, శ్రీనివాస్, నారాయణరెడ్డి, రాజరెడ్డి, నర్సయ్య, లక్ష్మన్, దేవేందర్, పెద్దిరాజం, రామ్‌రెడ్డి, నాగరాజు, నర్సయ్య, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న జర్నలిస్ట్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వీణ అనే మహిళకు డెలివరీ నిమిత్తం బి.పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలుపగా కుటుంబసభ్యులు దోనర్ కోసం వెతుకుతున్న సమాచారం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్ట్ ఇలియాస్‌కు తెలియడంతో స్పందించి వెంటనే బ్లడ్ బ్యాంక్‌కు వెళ్ళి సోమవారం రక్తదానం చేశాడు. కాగా రక్తదాత ఇలియాస్ ఇప్పటికే 24 సార్లు మెట్‌పల్లి, కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, హైదరాబాద్ వంటి ప్రదేశాలలో సమయం సంబంధం లేకుండా వెళ్ళి రక్తదానం చేశారు. అనంతరం అత్యవసర సమయంలో రక్తదానం చేసిన జర్నలిస్ట్ ఇలియాస్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, రక్తదాతల సంఘానికర్త ఉదయ్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, తదితరులు అభినందనలు తెలిపారు.

## త్రిశక్తి దేవాలయంలో స్టోర్ రూం నిర్మాణానికి భూమిపూజ

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



పట్టణంలోని త్రిశక్తి దేవాలయం వెనుక గల ఆలయంకు సంబంధించిన ఖాళీ స్థలంలో ఆలయానికి సంబంధించిన వస్తు సామాగ్రిని భద్రపరుచుకొనేందుకై స్టోర్ రూం నిర్మాణం కోసం ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు విధుమౌళి శర్మ పర్యవేక్షణలో సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, సభ్యులు అన్నం నాగరాజు, గుజ్జేటి శ్రీనివాస్, గుంటుక శ్యామ్, సముద్రాల భానుమూర్తి, బేతు భాస్కర్, జక్కుల ఆమరేందర్, ఆడెపు శివాజీ, వడ్డేపల్లి శివ, నాంపల్లి రఘు, గురుడు హన్మండ్లు, మ్యాన లింబాద్రి, గోదారి ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కాగ్రెస్ దొంగ హామీలను నమ్మరు..బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ

**సుడా చైర్మన్ జివిఆర్**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ దొంగహామీలను రాష్ట్ర ప్రజలు నమ్మరని జిల్లా సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుడా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జివిఆర్ మాట్లాడుతూ హుస్నాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన లక్షలాది జనాన్ని చూస్తేనే బిఆర్ఎస్ పార్టీ మరోసారి గెలవబోతుందని ధీమా వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో విడుదల చేయడంతో రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం సానుకూలంగా ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు డీలపడ్డాయన్నారు. ఆసరా పెన్షన్, వికలాంగుల పెన్షన్, రైతుబంధు, రైతుబీమా, రూ.400లకే సిలిండర్, తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 5లక్షల బీమా, వంటి పథకాలు బాగున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు.ఎన్నికల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గ అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచులు రొడ్డ పృథ్వీరాజ్, గోపాల్‌రెడ్డి, నాయకులు శాతరాజు యాదగిరి, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం కిరణ్, దండబోయిన శేఖర్, రఘు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



పట్టణంలోని సాహితీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు కీర్తి ఫంక్షన్ హాల్‌లో ముందస్తు బతుకమ్మ సంబురాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగురంగు పూలతో పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కల్వకోట చంద్రప్రకాస్ మాట్లాడుతూ తెలంగాణాలో మహిళలు జరుపుకునే పెద్ద పండుగే బతుకమ్మ అని బతుకమ్మ చరిత్రను విద్యార్థినిలకు వివరించి గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంతోష్, లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చేతుల మీదుగా బి ఫామ్ అందుకున్న డా.కల్వకుంట్ల సంజయ్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా హైదరాబాద్‌లో కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బి ఫామ్‌ను డా.కల్వకుంట్ల సంజయ్ సోమవారం అందుకున్నారు. అలాగే సిఎం కెసిఆర్ ఆశీస్సులు తీసుకున్నారు.

## బిఎస్పి భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 21న బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార గర్జన భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను బిఎస్పి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిశాంత్ కార్తికేయ సోమవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బిఎస్పి చీఫ్ ఆర్ఎస్పి హాజరవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఇట్టి సభకు బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జివిఆర్ నివాసంలో సోమవారం సాయత్రం శంకరపట్నం మండలం లింగాపూర్, మెట్టుపల్లి గ్రామాలలోని బీజేపీ కార్యకర్తలు 300మంది మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జివి.రామకృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపుకోసం తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, శంకరపట్నం జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గంట మైపాల్, మండల నాయకులు శాతరాజు యాదగిరి, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తును వదిలేద్దాం.. స్త్రీలపై అఘాయిత్యాలను ఎదిరిద్దాం..

**-ఉద్యమ గాయకురాలు విమలక్క**

రామగిరి-ప్రభాతవార్త



గత పదమూడు సంవత్సరాలుగా ఒక్కో సంవత్సరం ఒక్కో నినాదంతో నిర్వహిస్తున్న బహుజన బతుకమ్మ ఒక ఉత్సవం కాదు ఉద్యమం అని ఉద్యమ గాయకురాలు విమలక్క అన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా మండలంలోని సెంటినరీ కాలనిలో ఏర్పాటు చేసిన బహుజన బతుకమ్మ కార్యక్రమంలో విమలక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన బతుకమ్మ అనే ఉద్యమం ద్వారా అనేక విషయాలను తట్టిలేపుతూ ముందుకు సాగుతున్న సందర్భంలో ఈరోజు సెంటినరి కాలనీకి రావడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో గంజాయి మరియు మద్యం ఏరులై పారుతున్న సందర్భంలో మద్యపానానికి, గంజాయికి వ్యతిరేకంగా, మహిళలపై జరుగుతున్న అనేక వొత్తిళ్ళు, అఘాయిత్యాలకు, హింసలకు వ్యతిరేకంగా స్త్రీల కవాతుగా, పూల కవాతుగా మనమంతా ముందుకుయ సాగాల్సిన అవసరం ఉందన్నారు. కాబట్టి మద్యపానాన్ని, గంజాయిని అరికట్టాలని, గ్రామాలనుండి తరిమి కొట్టాలని, రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ నాయకులైనా సరే ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రశ్నించండి, నిలదీయండి అన్నారు. అదేవిధంగా మద్యపానం, గంజాయి లేని గ్రామాలు మాకు కావాలి, మహిళలపై జరిగే అఘాయిత్యాలు లేని సమాజం మాకు కావాలి అని ఐక్యంగా పోరాడితినే సాధ్యం అవుతుంది తప్పా ఏ ఒక్కరితో సాధ్యం కాదన్నారు. మద్యపానాన్ని, గంజాయిని గ్రామాల్లో లేకుండా ఎవరు చేస్తారో మీ మేనిఫెస్టోలో స్పష్టమైన వైఖరిని తెలియజేయండి అప్పుడే మేము ఆలోచిస్తాం అని చెప్పండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్‌పల్లి జెడ్పీచైర్మన్ జక్కు శ్రీ హర్షిణి, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ శ్రీదేవి, సర్పంచులు అల్లం పద్మ, పల్లె ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాంగ్రెస్ కార్యకర్త శ్రీధర్ బాబు గెలుపుకు కృషి చేయాలి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**

రామగిరి-ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా, మంథనిలో శ్రీధర్ బాబు గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, అదేవిధంగా బీఆర్ఎస్ అవినీతి పాలనను మరింత బలంగా ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్ళాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య తెలిపారు. సెంటినరీ కాలనీలోని స్థానిక ఐఎన్టీయూసీ కార్యాలయంలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల ఉసురు తీస్తూ వారి జీవితాలతో ఆటలా డుతున్నారని మండిపడ్డారు. కనీసం గ్రూప్1, 2 పరీక్షలు సరిగ్గా నిర్వహించలేని అసమర్థ పాలన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మేనిఫెస్టో ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉందని, గడప గడపకు తీవ్ర స్థాయిలో ప్రచారం చేస్తూ శ్రీధర్ బాబు ను మరోసారి రాష్ట్రంలో ఉన్నత పదవులను అలంకరించే విధంగా ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బి.వి స్వామి గౌడ్, టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, మండల కన్వీనర్ మహేశ్వర్ రావు, ప్రచార కార్యదర్శి ముస్త్యాల శ్రీనివాస్, బీసీసెల్ అధ్యక్షుడు బండారి సదానందం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు దాసరి శివ, ఎంపిటీసీలు, చిందం మహేష్, కోవ్వుల గణపతి, మహిళా

# రసాభాసగా సాగిన సర్వసభ్య సమావేశం

**- ఉపాధి హామీ బిల్లులు రాలేదని ఎపీఓను నిలదీత**

**- పలు శాఖ అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల సర్వసభ్య సమావేశం

సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం రసాభాసగా కొనసాగింది. ఉపాధి హామీలో పనులు చేసిన కూలీలకు డబ్బులు రావడం లేదని ఏపీవో దయామణిని సభలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనెకుమార్, పోతారం సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ నిలదీశారు. మంథని బస్సు డిపో నుంచి ముత్తారం మీదుగా జమ్మికుంట వరకు ఆర్టీసీ బస్సును పునరుద్దరించాలని, ఆర్టీసీ మంథని డిఎంను ఒడేడు ఎంపిటిసి కిషన్ రెడ్డి కోరారు. అలాగే సదరన్ క్యాంప్‌లో పాల్గొనేందుకు వికలాంగులు స్లాట్ బుకింగ్‌కు ఆన్‌లైన్ సెంటర్‌కు వెళ్లే బుకింగ్ కావడం లేదని ఎపిఎంను నిలదీశారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె సభలో చెప్పారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్, అటవీ శాఖ, విద్యుత్ శాఖల్లో జరగాల్సిన పనులు సక్రమంగా జరగడం లేదని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వారిని నిలదీశారు. సర్వసభ్య సమావేశం ఎన్ని సార్లు జరిగిన సమస్యలను విన్నవించినప్పటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదని సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పీటిసి చెలుకల స్వర్ణలత, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎస్ఐ మధుసూదన్ రావు, ఎంపిఓ బైరి వేణుమాధవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖ ఎఇలు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరుగలేదని కెకె ఆరోపించడం అర్థరహితం

**-సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అభివృద్ధి జరుగలేదని కాంగ్రెస్ నాయకులు కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించడం అర్థరహితమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు ఆరోపించారు. మండల కేంద్రంలో 30 పడుకల ఆస్పత్రి ఏర్పాటు జరుగలేదని కెకె మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2009కి పూర్వం, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో కళ్లతో చూసిన వారికి తెలుస్తుందని ఎద్దెవ చేశారు. దృష్టిలోపం ఉంటే నేత్ర వైద్యుని వద్ద కళ్ల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో అభివృద్ధి జరుగలేదని మాట్లాడడం జరిగిన అభివృద్ధిపై బహిరంగ విచారణకు సిద్ధమని కెకెకు సవాలు విసిరారు. అధికారం కోసం ఆరాటపడుతున్న వారికి ఎన్నికల అనంతరం వారి వారి అడ్రసులు గల్లంతుకావడం ఖాయమన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కెటిఆర్‌కు ఓట్లు వేసి భారి మెజార్టీతో గెలిపిస్తారని, కెటిఆర్ గెలుపుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఇక ముందయిన లేనిపోని ఆరోపణలు చేయడం కెకె మానుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద్ బహిరంగ సభకు భారి సంఖ్యలో ప్రజలు హాజరయి సభను విజయవంతం చేయాలని కోరారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# వాహనదారులు రోడ్డు నియమ, భద్రత పాటించాలి

**- పెద్దపల్లి ఆర్టీఓ రంగారావు**


పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఆర్టీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దపల్లి ఆర్టీవో రంగారావు వార్త న్యూస్ ప్రతినిధితో మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థులు పలు వాహనాల ద్వారా తమ గ్రామాలకు వెళ్తున్న క్రమంలో రహదారులపై రద్దీ ఏర్పడుతుందని, తద్వారా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పెద్దపల్లి ఆర్టీవో రంగా రావు తెలిపారు. వీరితోపాటు ఎంవిఐలు అల్లె శ్రీనివాస్, తోటమల్ల రవి కుమార్ తదితరులున్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**అలరించిన విద్యార్థుల ఆటపాట**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడకలను గాయత్రి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్య ప్రదర్శనలు పలువురిని అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల బాలికల ప్రిన్సిపాల్స్ వెంకటనాయక్, జ్ఞానచారి, బాలప్రసాద్ రామాంజనేయులు, మా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్, ఇల్లంతకుంట కళాశాల అతిథి అధ్యాపకులు ప్రభాకర్, స్థానిక కళాశాల అధ్యాపక బృందం శ్రీధర్, శ్రీనివాస్, వెంకన్న, నాంపల్లి, గజానంద్, కవిత, పాపారావు, సుమలత, సంతోష్, రాజు, భానుప్రకాష్, నాన్‌టీచింగ్ సిబ్బంది విజయకుమార్, శ్రీనివాస్‌లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఘన స్వాగతం

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి కూడలి వద్ద వెల్గటూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లక్ష్మణ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజారాంపెల్లి నుండి వెల్గటూర్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనబట్ల దినేష్, వెల్గటూర్ సర్పంచ్ మెరుగు మురళి, ఎంపిటిసి తిరుపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, ఉపసర్పంచ్‌లు సందీప్‌రెడ్డి, కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి విజయ్, రమేష్, ఉదయ్, మల్లేశం, లక్ష్మణ్, జితేందర్, వెంకటస్వామి, రవి, శ్రీనివాస్, సాగర్, శ్రీధర్, లింగారెడ్డి, అనిల్‌రెడ్డి, రాజయ్య, సాయి, సత్యం, లక్ష్మణ్, సంజీవ్, మహేష్, అశోక్, అప్పర్, శేషి, హరీష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదు

- ఆరు గ్యారంటీలు ట్రైలర్ మాత్రమే
- అసలు సినిమా తెరపైకి తెస్తే కెసిఆర్ ప్రచారంలో ఉండడం అనుమానమే
- కాంగ్రెస్ గ్యారంటీలకు సిఎం కెసిఆర్ ఆమోదముద్ర
- సామాజిక తెలంగాణ నిర్మాణం దిశగా కాంగ్రెస్ అడుగులు
- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ఇచ్చిన మాట తప్పదని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను సిఎం కెసిఆర్ ఆమోదించారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని 2014లో పెన్షన్ రూ. 1000 ఇస్తామని అన్ని పార్టీలు హామీ ఇచ్చాయి. 2018లో పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని రాయికల్‌లో జరిగిన ఓ సమావేశంలో పెన్షన్ రూ. 2000 ఇస్తామని తాను ప్రతిపాదించానని, అప్పటి మంత్రి కెటిఆర్ రూ. 2000 పెన్షన్ ఎక్కడి నుండి ఇస్తారంటూ ఎద్దేవా చేసి, చివరికి కాంగ్రెస్ చూపిన బాటలో నడిచి పెన్షన్ రూ. 2016 ఇస్తామన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నిరుద్యోగ భృతి రూ. 3000 ఇస్తామంటే బిఆర్ఎస్ రూ. 3016 ఇస్తామన్నారు. ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్లకు పెంచుతామంటే వాళ్లు 61 ఏళ్లు అన్నారు. పెన్షన్ వయసు 58 ఏళ్లు అంటే వాళ్లు 57 ఏళ్లు అన్నారు. కాంగ్రెస్ ప్రస్తుతం రూ. 500 లకు సిలిండర్ అంటే రూ. 400 అంటున్నారు. అధికారంలో ఉండి కూడా ఇన్నాళ్ల నుండి సిలిండర్ 400 లకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలనలో కేంద్రం సిలిండర్ ధర పెంచితే మహిళలపై భారం పడకూడదని వైఎస్సార్ రాయితీ కల్పించి, సిలిండర్ భారం సామాన్యులపై పడకుండా ఆదుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు కెసిఆర్ రాజముద్ర వేశారు. 2004-2014 మధ్య అర్హత ప్రాతిపదికన కుల, మతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఇల్లు కేటాయించామని అన్నారు. 2013-14 తెలంగాణ ప్రాంత బడ్జెట్ 60 వేల కోట్లు. ప్రస్తుతం 4 లక్షల కోట్ల బడ్జెట్ వరి ధాన్యానికి అదనంగా మద్దతు ధర రూ. 500 చత్తీస్‌ఘడ్ అమలు చేస్తున్నామని అన్నారు. సిలిండర్ రూ. 500 లకే రాజస్థాన్‌లో ఇస్తున్నామని, ఇల్లులేని నిరుపేద వర్గాలకు ఇల్లు నిర్మించడం కాంగ్రెస్ ఆలోచన విధానం. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ గృహాలు నిర్మించినామని, అర్హత ప్రాతిపదికన ఇల్లు లేని వారందరికీ ఇల్లు కేటాయించామని, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతినెలా రూ. 2500 ఇస్తామని కాంగ్రెస్ చెబితే మేము కూడా ఆమోద ముద్ర వేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సమిధలైన నిరుద్యోగ, యువత, ఉద్యోగస్తుల గురించి బిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఒక్క మాట అయినా చెప్పారా జాబ్ క్యాలెండర్ ప్రకటించారా. నిరుద్యోగ భృతిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా మంత్రి కెటిఆర్ మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులు ఓపిఎస్ కావాలని ఉద్యమిస్తుంటే పదేళ్ల నుండి నిద్రపోయి ఇప్పుడు పరిశీలించటానికి కమిటీ వేస్తారట అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో ఓపిఎస్ పునఃరుద్ధరిస్తామని చెప్పి, కార్యాచరణ సైతం ప్రారంభించామని అన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణం దిశగా కాంగ్రెస్ కృషి చేస్తుంది. గతంలో క్వింటాల్ పసుపునకు తులం బంగారం వచ్చేది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాటు కాంగ్రెస్ పాలనలోనే సామాజిక తెలంగాణ నిర్మాణంతోనే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుతాయి. మౌలిక వసతులు కల్పించడంపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టో రూపొందిస్తున్నామన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 20న రాహుల్‌గాంధీ పర్యటన ఉంటుందని ఎఐసిసి కార్యదర్శి తెలిపారు. తెలంగాణలో నూరు శాతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఇచ్చి, ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏర్పబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, విజయలక్ష్మి, గాజుల రాజేంధర్, దుర్గయ్య, పుప్పల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే రిఫరీ జడ్జీలూ మంథని విద్యార్థులు



**మంథని - ప్రభాతవార్త:** జాతీయ కరాటే పోటీలకు మంథని కరాటే విద్యార్థులు రిఫరీలుగా జడ్జీలుగా ఎంపికై అందరి మన్ననలను అందుకున్నారని కోచ్ కావేటి సమ్మయ్య తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం ఎల్‌బి నగర్‌లోని కెకె గార్డెన్స్‌లో రెఫరీ జడ్జీ స్కీన్‌బోర్డు రాతపరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించగా మంథనికి చెందిన సిటోరియా కరాటే విద్యార్థులు మెట్టు హాసిని, ఎండి తైబా అర్హత సాధించారు. కరాటే అసోషియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డబ్ల్యూకెఎఫ్ కొత్త పద్ధతిలో 2023 సంవత్సరానికి పరీక్షలు నిర్వహించారు. దీనిలో వీరు రిఫరి ఏ, రిఫరి బి పరీక్షల్లో విజయం సాధించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి షిహన్ రజనిష్ చౌదరి, తెలంగాణ రిఫరీ కమీషన్ చైర్మన్ పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, కార్యదర్శి నరేందర్ లు అర్హత సాధించిన వారికి సర్టిఫికేట్లను అందించారు.

## సిఎం కేసీఆర్ చేతుల మీదుగా బి ఫాం అందుకున్న ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా సోమవారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ బిఆర్ఎస్ పార్టీ బి ఫామ్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ సిఎం కెసిఆర్ ఆశీస్సులు తీసుకున్నారు.

## రామగుండం భాజాపా అభ్యర్థిగా డాక్టర్ వివేక్ పోటీ ?

- పార్టీ అధిష్టానం ఆలోచన !




**గోదావరిఖని, ప్రభాతవార్త:** కార్మిక క్షేత్రమైన రామగుండం నుంచి బిజెపి పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంపీ డాక్టర్ వివేక్‌ను రంగంలోకి దించాలని బిజెపి అధిష్టానం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమైన నాయకులను వివిధ అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేయించే వ్యూహంతో ముందుకు వెళ్తున్న బిజెపి రామగుండం నుంచి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని రంగంలోకి దింపడం ద్వారా సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. జనరల్ స్థానమైన రామగుండం నుంచి ఎస్సీ కులానికి చెందిన వివేక్‌ను పోటీ చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవలననే మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ బిజెపికి రాజీనామా చేసి వెళ్లిన క్రమంలో ఆయన స్థానంలో ఎమ్మెల్యే అభ్యర్థి దొరకడం బిజెపి పార్టీకి ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలో వివేక్‌ను రంగంలోకి దింపితే రామగుండం స్థానాన్ని కైవసం చేసుకునే అవకాశం ఉంటుందని బిజెపి శ్రేణులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే డాక్టర్ వివేక్ వెంకటస్వామిని చెన్నూరు ఎస్సీ లేదా ధర్మపురి ఎస్సీ నియోజక వర్గాల నుంచి పోటీ చేయించాలని భావించారు. ఈ రెండు స్థానాల నుంచి పోటీ చేసేందుకు వివేక్ ఆసక్తిగా లేకపోవడంతో ఆయనను రామగుండం నుంచి బరిలో దింపితే ఎలా ఉంటుందని విషయంలో ఆలోచన చేస్తున్నారు. రామగుండం నుంచి బిజెపి పార్టీ టికెట్‌ను పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి కూడా ఆశిస్తున్నట్లు సమాచారం. ఇటీవలనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఆమె బిజెపి వైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. బిజెపి నుంచి టికెట్ ఆశిస్తున్న వారిలో జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, గోదావరిఖనిలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ క్యాస శ్రీనివాస్, మరో ప్రముఖ వ్యాపార వేత్త రాజేశ్వర శర్మ లాంటి వారు కూడా భాజాపా టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు. వారు టికెట్ కోసం దరఖాస్తులు కూడా చేసుకున్నారు.

## మాయ మాటలతో మళ్లీ మోసం చేయాలనుకుంటున్న బిఆర్ఎస్

- రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే - మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**ముత్తారం, ప్రభాతవార్త:** మాయ మాటలతో బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మళ్లీ మోసం చేయాలనుకుంటుందని ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి, రంగయ్యపల్లి గ్రామాలకు చెందిన 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలోచేరగా, సోమవారం వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సింగల్ విండో మాజీ చైర్మన్ తన్నీరు రాజేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పని రాజేశం, వార్డు సభ్యుడు జాగరి రాజు, కొట్టె రాజ్‌కుమార్, అల్లం శ్రీకాంత్, తీర్థాల శ్రీకాంత్, ఎగ్గాడి రవీందర్, పెట్టం రవీందర్, జంగం రమేష్, మేకల సంతోష్, బైరి అనిల్, సత్రం లింగేశంతోపాటు 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఇందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలి, ఉపాధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల జనరల్ సెక్రటరీ కొలిపాక శంకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, బిసి సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమిశెట్టి నారాయణ, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇటుకల రమేష్, వార్డు సభ్యులు అర్సం రవీందర్, సీనియర్ నాయకులు కోల విజయ్, బగ్గని శ్రీను, రాజ సమ్మయ్య, తీర్థాల సురేందర్, పెద్ది లక్ష్మయ్య, చింతం రాజేశం, మేకల లక్ష్మిరాజం, పెట్టేం శంకర్, వేల్పుల రమేష్, అక్కపాక సతీష్, చొప్పరి శ్రీకాంత్, జాగరి సమ్మయ్య, పెట్టేం స్వామి తదితరులున్నారు.



## అవినీతి బిఆర్ఎస్ అసమర్థ కాంగ్రెస్‌కు మంథనిలో మనుగడ లేదు

- మంథనిలో బిజెపి విజయం ఖాయం - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలకు నిలయమైన అధికార బిఆర్ఎస్ పార్టీ అదేవిధంగా అసమర్థ కాంగ్రెస్ పార్టీకి మంథని నియోజకవర్గంలో స్థానం లేదని వచ్చే ఎన్నికల్లో మంథనిలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని మహలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు తో కలసి మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు మనుగల లేకుండా పోతుందన్నారు. ఇక్కడ కొత్త నాయకత్వానికి పట్టం కట్టడానికి ప్రజలు చూస్తున్నారని 40సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాల బిఆర్ఎస్ ఇక్కడ ఉన్న అన్ని వనరులను దోచుకోని అవినీతి సోమ్మును పోగు చేసుకుందన్నారు. మంథని నియోజకవర్గంలో హత్యారాజకీయాలకు, గంజాయి పాలనకు చరమగీతం పాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ చెపుతున్న 6గ్యారెంటీ పథకాలు బూటకమన్నారు. బిఆర్ఎస్ పథకాలు కేవలం ఆపార్టీ కార్యకర్తలకు మాత్రమే దక్కుతున్నాయని పేదవారికి ఒక్క పథకం కూడ రావటం లేదన్నారు. కాంగెస్, బిఆర్ఎస్ పార్టీలు ఆచరణ సాధ్యం కాని హామీలను మ్యానిఫెస్టోలో పెట్టి ప్రజలను మోసం చేస్తుందన్నారు. సబ్బండ వార్గలకు న్యాయం కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, జిల్లా ఇంఛార్జ్జి రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు చీలారపు పర్వతాలు, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, మహిళా మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి ఉడుముల విజయరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కొండ పాక సత్యప్రకాశ్, చిలువేరి సతీష్‌కుమార్, బూడిద తిరుపతి, కోరబోయిన మల్లికార్జున్ పటేల్, పాగే రంజింత్, బండ మల్లారెడ్డి, ముడతనపల్లి ప్రభాకర్, వీరబోయిన రాజేందర్, ములుమూరి శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, భోగోజు శ్రీనివాస్, రాపర్తి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఫలితాల్లో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విజయకేతనం



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే అత్యున్నత భోధనా ప్రమాణాలతో శిక్షణను అందిస్తూ అన్ని ఆర్మీ ర్యాలీలలో అద్భుత విజయాలు నమోదు చేస్తున్న ఏకైకా అకాడమీ కరీంనగర్ ఢిల్లీ డిఫెన్స్ అని చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 25న ప్రకటించిన ఇండియన్ ఆర్మీ ఫలితాలలో వివిధ విభాగాలలో 144 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందని కొత్త సతీష్ రెడ్డి తెలిపారు. సోమవారం కొత్తపల్లి మండలం రేకుర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించి ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల వివరాలు వెల్లడించారు. ఎస్ఎస్‌సి జీడి వివిధ విభాగాలలో 22 మంది విద్యార్థులు, ఈనెల 4వ తేదీన వెలువడిన రాష్ట్ర కానిస్టేబుల్ ఫలితాలలో 21 మంది విద్యార్థులు, ఆర్మీతో కలిపి మొత్తం 187 మంది ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. మారుతున్న అభ్యర్థుల ఎంపిక విధానానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఢిల్లీ డిఫెన్స్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. అకాడమీ విద్యార్థులకు ప్రశ్నల సరళిపై కఠినతా స్థాయిలపై అవగాహన పెంపొందేలా ప్రతిరోజు పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారి అభ్యసన సామర్థ్యాలు పెంచుకునేలా శిక్షణ




ఇస్తున్నామన్నారు. లోపాలు తెలుసుకుని సవరించుకునేలా గ్రాండ్ టెస్టులని నిర్వహిస్తూ పరీక్షల్లో విజయం సాధించేలా నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఒక స్పష్టమైన నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దాని కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. చేసే పనిని తపస్సుతో భావించినప్పుడే, ప్రతి ఒక్కరు విజయం సాధించగలరని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ లక్ష్యాలపై దృష్టి పెట్టేలా వాటి సాధనకై నిరంతరం కృషి చేసేలా ప్రోత్సహిస్తూ వారి పరీక్షలకి అనుగుణంగా శారీరక, మానసిక శిక్షణ విద్యార్థులకి అందిస్తుందన్నారు. ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు, రాత, శారీరక పరీక్షల్లో విజయం సాధిస్తున్నారని తెలిపారు. ఇంతటి విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, సిబ్బందికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో సైనిక ఉద్యోగాల ఆశావహులు, నిరుద్యోగులు చేరి ఉద్యోగులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## మహేశ్వరి అలంకరణలో అమ్మవారు

### - వైభవంగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రులు వైభవంగా ప్రారంభమైయ్యాయి. 2వ రోజు సోమవారం దుర్గాభవానీ అమ్మవారు మహేశ్వరి అలంకరణలో నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుషష్ఠ్య ప్రవార పూజ, చండీ హోమం, కన్యాసువాసినీ పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారె పెట్టి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# దేశభక్తి, సామాజిక బాధ్యత చాలా కీలకంగా వ్యవహరిస్తాయి

### - అల్ఫోర్స్ హై స్కూల్ ఎన్‌సిసి క్యాండెట్లతో నరేందర్‌రెడ్డి ముఖాముఖి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** దేశభక్తి, సామాజిక బాధ్యత చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, పౌరులను ఉత్తమంగా తీర్చిదిద్దుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కల్నల్ డానియల్ లాటెమ్, సాగర్ సింగ్, ఆర్.సంజీవ్, ఇతర ఎన్‌సిసి అధికారులతో కలిసి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్‌లో నిర్వహింపబడుతున్న ఎన్‌సీసీ క్యాంపులో భాగంగా కెడట్లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌సిసి క్రమశిక్షణకు మారుపేరని, దేశానికి గొప్ప రక్షణ కవచమని అభివర్ణించారు. దేశంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో ఎన్‌సిసి వారి పాత్ర చాలా అభినందనీయమైనదని, నిర్విరామ కృషి చేస్తున్న ఎన్‌సీసీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అల్ఫోర్స్ వారికి ఈ అవకాశం ఇవ్వడం ద్వారా మరింత ఖ్యాతి పొందవచ్చని చెప్పారు. కల్నల్ డానియల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యాసంవత్సరంలో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రణాళికలను ప్రత్యేకంగా రూపొందించి ప్రజల్లో ప్రత్యేకంగా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం జరుగుతుందని తెలుపుతూ ఈ క్యాంపు ద్వారా కెడెట్లో నూతనోత్సాహం వస్తుందని, దేశానికి




సేవ చేయాలనే కోరిక చిగురిస్తుందని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చాలా చక్కటి పర్యవేక్షణ, వనరులు, వసతులు ఉన్నందున ఈ శిబిరం ఏర్పాటు చేయడమైనదని చెప్పారు. కెడట్లు చేసిన పలు విన్యాసాలు ఆకర్షణగా నిలిచాయి. వారందరూ ఆనందోత్సవాల మధ్య వివిధ బాధ్యతలను నిర్వర్తించే తీరును, హక్కులను సంరక్షించే విధానాలను తెలుసుకున్నారు. ఎన్‌సిసి అధికారులు చెపినటువంటి మార్గదర్శకాలనింటిని నివేధిక రూపంలో తయారు చేశారు. ఈ కార్యక్రమంలో కె.త్రివేణి, ఎం.పురుషోత్తం, ధ్రువకుమార్, సిహెచ్.ఉదయశ్రీ, జి.సత్యప్రకాశ్, పాదంసింగ్, వికాస్ కుమార్, పుసురి మల్లప్ప, రఫీక్ ముల్ల, హకీంసింగ్, పాఠశాల ప్రిన్సిపాల్, కేర్‌టేకర్, కెడట్లు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ప్రచారంలో
## పాల్గొన్న మంత్రి గంగుల కుటుంబ సభ్యులు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పలు డివిజన్‌లలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు భార్య రజిత, కూతురు జాహ్నవి, అన్న గంగుల సుధాకర్, వదిన శారద ఇంటింటి ప్రచారం సోమవారం నిర్వహించారు. పలు పనుల నిమిత్తం మంత్రి ఇంటికి వెళ్లినప్పుడు అత్యంత ఆప్యాయంగా తమని కుటుంబ సభ్యుల్లా చూసిన వ్యక్తులకు వచ్చే గెలిపిస్తమని ప్రజలు చెప్పినట్లుగా మంత్రి కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల నుంచి మంచి స్పందన వస్తుందని వారు అన్నారు. కారు గుర్తుకు ఓటేసి కరీంనగర్‌లో గంగుల కమలాకర్‌ని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తామని, ఓటర్లు అభయమిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హామీలన్నీ మోసపూరితమే

### - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ మోసపూరితమైనవని, తెలంగాణ ప్రజల్ని మరోసారి మోసం చేసే హామీలు ఇచ్చారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి విమర్శించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఇక మోసపోరని బీఆర్ఎస్ పాలనకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. బతుకు తెలంగాణ కోసం సకలవర్గాలు, సబండ వర్గాలు ఏకమై ఐక్యంగా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## త్రినిటీ ఇంజనీరింగ్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** సోమవారం త్రినిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు బతుకమ్మలు పేర్చి కాలేజీ ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ, సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మ ఆడడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. మన సంస్కృతిని ప్రతిబింబించే ఇలాంటి పండుగలను కళాశాలలో జరపడం వల్ల మన సంస్కృతిని మనం పరిరక్షించుకున్న వాళ్ళం అవుతామని, భవిష్యత్ తరాలకు పండుగ గొప్పతనం గురించి తెలుస్తుందని, వేడుకకు హాజరైన కళాశాల చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



# దేవంపల్లి చాంపియన్‌షిప్ క్రీడాకారులకు బహుమతి అందజేత

### - ముగిసిన జోనల్‌స్థాయి క్రీడాపోటీలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ జోనల్‌స్థాయి క్రీడాపోటీలు సోమవారం అట్టహాసంగా ముగిసాయి. దేవంపల్లి గురులంలో కోకో, వాలీబాల్, క్యారమ్స్, అథ్లెటిక్స్, అండర్14, అండర్17, అండర్19



విభాగాలలో 1200మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ క్రీడలలో క్రీడాకారులు ప్రతిభను కనబరిచి గెలుపొందారు. మానకొండూర్(దేవంపల్లి)గురుకుల పాఠశాలకు చెందిన అండర్17 విభాగంలో ప్రతిభను కనబరిచి టీం ఓవరాల్‌గా గెలుపొంది ఛాపియన్‌షిప్ ట్రోఫీని అందుకున్నారు. అలాగే అండర్14 విభాగంలో ఒరల్ ఛాపియన్‌షిప్‌గా బోధన్, టీం క్రీడలో జమ్మికుంట, ముథోల్ గెలుపొందారు. అండర్19 విభాగంలో టీం గేమ్ ఛాపియన్‌షిప్‌గా రుక్మాపూర్ గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌సిఓ మేరిపసుపాదం, సిఎంఓ జార్జివర్కి, జగిత్యాల డిసిఓ పివి.రావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటమి క్రీడాస్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడాస్ఫూర్తిని నిత్య జీవితంలో కూడా అలవర్చుకోవాలని అన్నారు. క్రీడలో రాణించిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లచ్చయ్య, సూర్యప్రకాష్‌రావు, కుమారస్వామి, శివప్రసాద్, వీరేశం, నిరంజన్, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 200మంది బిజెపికి రాజీనామా... బిఆర్ఎస్‌లో చేరిక

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:




హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలలో చేరికలు, కూడికలు ఊపం దుకున్నాయి. ఇంత కాలంగా ఈటల రాజేందర్ వెంట ఉన్న బిజెపి, దాని అనుబంధ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఒక పక్క జమ్మికుంటలో బిజెపి జనగర్జన సభ జరుగుతుండగా, మరో పక్క హుజురాబాద్ సిటీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కండువాలు కప్పు కుని తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా యు వ నాయకులు జవ్వాజి కుమారస్వామి, యార్ల అరవిందలు మాట్లాడుతూ గతంలో ఏడు సార్లు జరిగిన ఎన్నికలలో ఈటల రాజేందర్ గెలుపు కోసం తామంతా ఎంత కష్టపడిన తమకు గుర్తింపులేదని, కనీసం ఆధారణ లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థి దశ నుండి ఈటల వెంట ఉన్నప్పటికి ఏనాడు తమను పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి చేరమన్నారు. యువనా యకులు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పదవి బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి నియోజక వర్గంలో చేసే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమని బిఆర్ఎస్ పార్టీలోకి చేరడానికి దోహదం చేసాయన్నారు. యువకులు ఎదగాలంటే యువనాయకుడు అవసరం అని, కౌశిక్‌రెడ్డి యువనాయకుడు, సత్తా ఉన్న నాయకుడు కావడంతో ఆయన ఆధ్వర్యంలో పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి నుంచి వచ్చిన యువనాయకులందరికి అవకాశాలు కల్పిస్తామని, వారంత బిజెపి నుంచి బిఆర్ఎస్‌లోకి రావడం, నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అయిందన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో ఎవరు ఊహించని విధంగా భారీ మెజార్టీతో గెలుపొందుతామన్నారు. పార్టీలోకి వచ్చిన యువకులందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో రావర్తి అఖిల్, పొన్నాల అనిల్, జానీ, విజయగిరి రాకేష్, కనుకుల రాజు, గోనే రాజు, ప్రవీణ్, వీరాస్వామి, బ్రహ్మం, బాషా, ఆసిఫ్, శ్రీకాంత్, బన్నీ, వంశీలతో 200మంది పైచిలుకు యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, కరీంనగర్ జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, మాజీ వైస్ ఎంపిపి చొక్కా రంజిత్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాషాయమయమైన జమ్మికుంట పట్టణం

- కార్యకర్తల్లో కమలం జోష్ నింపిన ఈటల
- రాజ్‌నాథ్ సింగ్ కు స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ బిజెపి అభ్యర్థి తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఏర్పాటు చేసిన ప్రజా గర్జన సభకు తొలిసారిగా భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ముఖ్య అతిధిగా హజరై ఎన్నికల శంఖారావం పూరించారు. ఈ సంద ర్భంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు భారీ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి డప్పు చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించారు. సోమవారం పెద్ద ఎత్తున జనంతో పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి నిర్వహించి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకున్నారు. జన గర్జన బహిరంగ సభకు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రాక సందర్భంగా జమ్మికుంట పట్టణం జనాలతో కిక్కిరిసింది. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు నుండి అలాగే జమ్మి కుంట హుజురాబాద్ పట్టణాల నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి రాజ్ నాథ్ సింగ్ కు ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేసేందుకు బిజెపి శ్రేణులు, అభిమానులు, నాయకులు కృషి చేశారు. డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, ఆట పాటలతో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేశారు.

# ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చూపిస్తా

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ లో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, తనకు ఆశీర్వదించి అవకాశం ఇస్తే చొప్పదండి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం సాయంత్రం మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పథకాలనే కాపీ కొట్టి తాము చేసినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నారని, సిఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేరలేదని, డబుల్ బెడ్ రూం, దళితులకు 3 ఎకరాల భూమి, పేదలకు ఇళ్ళ స్థలాలు, ఏకకాలంలో రుణమాఫీ, నిరుద్యోగ భృతి వంటి ఎన్నో హామీలను సిఎం మర్చిపోయారని ఆయన విమర్శించారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ ని నిలిచాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీతో పాటు 500 రూపాయలకే సిలిండర్, పండించిన పంటలకు గిట్టుబాటు ధర, ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషన్, అంబేడ్కర్ అభయహస్తం, ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలుతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి మరెన్నో సంక్షేమ పథకాలను చేపట్టి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు



అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద రెడ్డి, లక్ష్మారెడ్డి, మారంపల్లి లక్ష్మణ్, బత్తిని శ్రీనివాస్, గంగాధర్, ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, హరినాథ్, రాకేష్, రాజన్న, శ్యాంసుందర్, రాజిరెడ్డి, మల్లేశం, నక్క అనిల్, సాయి, తిరుపతి, భాస్కర్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ ముఖ్య అనుచరులతో అత్యవసర సమావేశం

**భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడి..**

**బీజేపి సీనియర్ నాయకులు రేండ్ల సనత్ కుమార్..**

రామగిరి-ప్రభాతవార్త



బీజేపి సీనియర్ రాష్ట్ర నాయకులు,మంథని నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రేండ్ల సనత్ కుమార్ మంథని నియోజకవర్గం లోని సీనియర్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు,ముఖ్య అనుచరులు, అంతరంగీకులతో తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా రేండ్ల సనత్ మాట్లాడుతూ రానున్న ఎలక్షన్ల ను దృష్టి లో పెట్టుకొని నియోజకవర్గ అభివృద్ధి,నమ్ముకున్న నాయకులకోసం అందరి ఆలోచనలను పరిగణలోకి తీసుకోని త్వరలో నిర్ణ యం తీసుకోవడం జరుగు తుం దన్నారు. మంథని నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల అధ్య క్షులు,కార్యదర్శులు,మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కోరారు. జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీని కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు. పార్టీకి, కార్యకర్తలకి ఏ ఇబ్బంది వచ్చిన తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట జన గర్జన సభకు భారీగా తరలివెళ్ళిన శ్రేణులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం నుండి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిజెపి హుజూరాబాద్ జన గర్జన సభ నిర్వహించిన నేపథ్యంలో మండలంలో అన్ని గ్రామాల నుండి ప్రజలు బిజెపి కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్ళారు. ఈ జన గర్జన సభకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సాంస్కృతిక శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరుకానున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివెళ్ళారు. ఈ సభకు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రతి ఇంటి నుండి హజరై ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ ఎమ్మెల్యేగా హైదరాబాద్ ప్రజల ముందు ఉంటానని కోరడమైనది. అందుకుగాను ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు.

## రెండవ రోజు గాయత్రి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారి రెండవరోజున గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శన మి చ్చారు. హౌసింగ్ బోర్డులో ఏర్పా టు చేసిన అమ్మవారి మంటపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం, సాయంత్రం 108 జంటలు అమ్మవారికి అష్టోత్తర శతనామావళి పూజలు జరిపిం చారు. ప్రధాన అర్చకులు సము ద్రాల కిషోరాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి నూతన వస్త్రాలు పలు విధాలుగా సమర్పించిన ప్రసాదాలను వితరణ చేసారు. అమ్మవారి మెడలో ముత్యాల హారం పొదిగారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ నిర్వాహకులు కె విజేందర్‌రెడ్డి, కె రవిపందర్‌రెడ్డి, సుధాకర్, సాంబశివరెడ్డి, సంతోష్‌రెడ్డిలతో వందలాది మంది పాల్గొన్నారు.

# గనులపై ఏఐటీయుసి, సిఐటీయు నిరసనలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులకు తక్షణమే ముందుగా ప్రకటించిన విధంగా 32శాతం లాభాల్లో వాటా చెల్లించాలని, లాభాల వాటా చెల్లింపు ప్రక్రియ ఎన్నికల కోడ్‌కు సంబంధం లేదని ఆరోపిస్తూ ఎఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వేర్వేరుగా నిరసన తెలిపారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్‌లు, ఓసిపిలలో నిరసనలు చేపట్టి గని అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. సిఐటియు ఆధ్వ ర్యంలో కూడా ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ప్లేకార్డుల ప్రదర్శిస్తూ, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, నాయకులు మెండే శ్రీనివాస్, ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు మాట్లాడారు. సింగరేణి లాభాల వాటా అసెంబ్లీ ఎన్నికల కోడ్ కూయకముందే ప్రకటించిన ఆర్థిక అంశం కాబట్టి, కోడ్ అడ్డంగా ఉందని పరిగణించే అంశం కాదని, రాబోయే దసరా అడ్వాన్స్, దీపావళి బోనస్ తదితర చెల్లింపులు ఎలాంటి పెట్టకుండా కార్మికులకు చెల్లించి, పండుగల ముందు ప్రశాంతంగా కుటుంబాలతో హాయిగా గడిపే విధంగా న్యాయంగా రావాల్సినవన్ని కూడా తప్పకుండా ఇవ్వాలిందేనని డిమాండ్ చేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, సంకె అశోక్, ఎస్.వెంకట్ రెడ్డి, ఎం.ఎ. గౌస్‌తోపాటు తదితరులు, సిఐటియుసి నాయకులు ఆరెపల్లి రాజమౌళి, ఎస్.కె.గౌస్, సిహెచ్.వేణుగోపాల రెడ్డి, జెల్ల గజేంద్ర, మానాల రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

స్థానిక గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం బతుకమ్మ వేడుకలు అంబరాన్ని అంటాయి. డిగ్రీ కళాశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి భక్తి శ్రద్ధలతో రకరకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి సంబురాలు చేసుకున్నారు. విద్యార్థినుల ఆట పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లంకి రజనీ శ్రీనివాస్ హాజరై వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బతుకమ్మ పండుగ మన ఆచార సంప్రదాయాలలో భాగమని, రకరకాల పూలతో ఎంతో భక్తి శ్రద్ధలతో, మిత్రుల తోనూ, బంధువులతోనీ, కుటుంబ సమేతంగా 9 రోజులు మన తెలంగాణ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు జరుపుకునే గొప్ప పండుగని అన్నారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాల్లు శారద, రజిత, శ్రీ విద్య, ఆమని, సరస్వతీ, రవళి, రమ్య, ప్రిన్సిపాల్ రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోడ్ పేరుతో లాభాల వాటాను అడ్డుకోవడం సరికాదు

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎన్నికల కోడ్ పేరుతో సింగరేణి కార్మికుల లాభాల వాటాను అడ్డుకోవడం సరికాదని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. వెంటనే కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటాను అందజేయాలని డిమాండ్ చేస్తూ టిబిజికెఎస్ ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో సోమవారం వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే కార్మికులకు చెల్లించవాల్సిన వాటాను చెల్లించకపోతే కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు, జిఎం కమిటీ నాయకులు, రెసిడెన్షియల్ కమిటీ నాయకులు, ఫిట్ కార్యదర్శులు, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ, అన్ని కమిటీ నాయకులతోపాటు కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్జీ 2 ఓసిపి 3 కృషి భవన్, బేస్ వర్క్‌షాప్, వకీలుపల్లి మన్, ఎస్అండ్‌డి సెక్షన్, సిహెచ్‌పి, ఆర్జీ 2 వర్క్‌షాప్‌లలో ఎఐటియుసి ఆధ్వర్యంలో అధికారులకు వినతి అందజేశారు. ఎన్నికల కోడ్ పేరుతో లాభాల వాటాను నిలుపుదల చేయడం సరైంది కాదని, వెంటనే కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, జిగురు రవీందర్, బి.అన్నారావు, బి.శ్యాంసన్, జి.సాంబ శివ రావు, ఆవుల రవి కుమార్, ఎజ్జె రాజయ్య, బొట్ల సంతోష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరనున్న నేలకంటి రాము

**- మరో వంద మంది యువకులు కూడా**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో యువజన నాయకుడిగా పేరు ఉన్న నేలకంటి రాము కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఈ సారి గెలుపు బాటలో నడుస్తున్నందు వల్ల తాను కూడా పార్టీలో చేరి రాజ్‌ఠాకూర్ నాయకత్వంలో తిరిగి కొనసాగాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 19వ తేదీన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వస్తున్న సందర్భంగా పార్టీలో తిరిగి చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆయనతోపాటు తన మిత్రులు అందరూ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు రాము తెలిపారు. కాగా నేలకంటి రాము దాదాపు పది సంవత్సరాల పాటు మక్కాన్‌సింగ్ ప్రధాన అనుచరునిగా వ్యవహరించారు. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భాలలో రాము ప్రధాన పాత్ర వహించారు. రాము రంగ ప్రవేశంతో కాంగ్రెస్ పార్టీ శిబిరం మరింత కళకళలాడే అవకాశాలు ఉన్నాయి.

## కాంగ్రెస్‌లో చేరిన చెప్యాల మాజీ సర్పంచ్,మాజీ ఉపసర్పంచ్‌లు

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్కపెల్లి రాజేశం,మాజీ ఉపసర్పంచ్ దయ్యాల బీరయ్య,సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గడ్డం జీవన్‌రెడ్డి,గుజ్జుల సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి వార్త

## రాహుల్ గాంధీ పర్యటన రూట్ మ్యాప్ పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 19న జిల్లాలో రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో సోమవారం ఏఐసిసి సెక్రటరీ రోహిత్ చౌదరి రూట్ మ్యాప్ పరిశీలనకు పెద్దపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా రోహిత్ చౌదరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా రోహిత్ చౌదరికి ఆయన పూలమాల వేసి సత్కరించారు. అదేవిధంగా రామగుండం అభ్యర్థిగా ఎంపికైన మక్కాన్‌సింగ్‌ను కూడా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రెస్‌క్లబ్ బాయ్‌కి ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయ్‌గా పని చేస్తూ డయాలసిస్ సమస్యతో బాధ పడుతున్న దస్తగిరికి సోమవారం సీతారామ సేవా సమితి సభ్యులు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ సమితిలోని సభ్యులందరూ ప్రతి నెల 100 రూపాయలు జమా చేస్తూ ఆపదలో ఉన్న వారికి, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారికి అందిస్తూ సేవా మార్గంలో నడుస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత లక్ష్మీ, మేడగోని స్వప్న, సమ్మెట స్వప్న, పిట్టల చంద్రకళ తదితరులున్నారు.

## దుర్గాదేవి ఆలయంలో జిఎం దంపతుల పూజలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



శరన్నవరాత్రుత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో కొలువై ఉన్న దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో ఏరియా జిఎం ఎల్వి. సూర్య నారాయణ మాలతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గని మేనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, అధికారులు, ఉద్యోగులున్నారు.

# మహిళలు,దివ్యాంగులు,మోడల్,యువతకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు

**జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మహిళలు,దివ్యాంగులు, మోడల్,యువతకు,ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి శాసనసభ నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలంలో నెం.47ను మోడల్ పోలింగ్ కేంద్రంగా, మల్లాపూర్ మండలంలో పోలింగ్ కేంద్రం నె.56 మహిళలకు,మల్లాపూర్ మండలంలోని నెం.66 కేంద్రాన్ని మోడల్‌గా,కోరుట్ల మండలంలో పోలింగ్ కేంద్రం నెం.147 మహిళలకు,97,164 కేంద్రాలను మోడల్ గాను,134 కేంద్రాన్ని యువతకు కేటాయించామని తెలిపారు.మోట్‌పల్లి మండలంలోని 38,200 కేంద్రాలను మహిళలకు,236ను దివ్యాంగులకు,208 కేంద్రాన్ని మోడల్ గాను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జగిత్యాల శాసనసభ నియోజకవర్గంలో రాయికల్ మండలం పోలింగ్ కేంద్రం నెం.39 మహిళలకు,27 కేంద్రాన్ని మోడల్‌గాను, బీర్‌పూర్ మండలంలో కేంద్రం నెం.83 మహిళలకు, నెం.67 మోడల్ కేంద్రంగా, సారంగాపూర్ మండలంలో పోలింగ్ కేంద్రం నెం.101 మహిళలకు,నెం.104 మోడల్ కేంద్రంగా,నెం.90 యువ తకు కేటాయించామని తెలి పారు.జగిత్యాల రూరల్ మండలంలో పోలింగ్ నెంబర్ 116 మహిళలకు, నెంబర్ 254 మోడల్ కేంద్రంగా,జగిత్యాల పట్టణంలో నెంబర్ 148 మహిళలకు,నెంబర్ 247 కేంద్రాన్ని దివ్యాంగులకు,నెంబర్ 155 మోడల్ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ధర్మపురి నియోజకవర్గంలో బుగ్గారం మండలంలో పోలింగ్ కేంద్రం నెంబర్ 58 మహిళలకు,నెంబర్ 7 మెడల్ కేంద్రంగా,ధర్మపురి మండలంలో పోలింగ్ కేంద్రం నెంబర్ 31 మహి ళలకు,నెం.32 కేంద్రాన్ని దివ్యాం గులకు, నెంబర్.144 మోడల్ కేంద్రంగా,162 కేంద్రాన్ని యువత కొరకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఎండపల్లి మండలం పోలింగ్ కేంద్రం నెంబర్ 97 మహిళ లకు, గొల్లపల్లి మండలం పోలింగ్ కేంద్రం నెంబర్ 181 మహి ళలకు,210 కేంద్రాన్ని మోడల్‌గా, పెగడపల్లి మండలం పోలింగ్‌కేంద్రం నెంబర్ 245 మహిళలకు,253 కేంద్రాన్ని మోడల్‌గా వెల్గటూర్ మండలంలో పోలింగ్‌కేంద్రం నెంబర్ 76ను మోడల్ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.



# పబ్లిక్ ప్రదేశాలలో బ్యానర్లు, వాల్ రైటింగ్‌లు ఉండరాదు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

కరీంనగర్ ప్రభాతవార్త:





భారత ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల ఏర్పాటు చేసిన క్రమంలో జిల్లాలో పబ్లిక్ ప్రదేశాలలో బ్యానర్లు, వాల్ రైటింగ్‌లు లేకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిపితో కలిసి ఆర్వోలు, ఇతర ఎన్నికల నోడల్ అధికారులకు ఎన్నికల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని పబ్లిక్ ప్రదేశాలలో ఎక్కడ కూడా బ్యానర్లు గాని, వాల్ రైటింగ్‌లు గాని లేకుండా ఎప్పటికప్పుడు పర్యవే క్షించాలని, ఇప్పటికి తొల గించకుండా ఉన్నట్లు దృష్టికి వచ్చినట్లయితే పంచా యతీ సెక్రటరీలు, మున్సిపల్ అధికారులపై ఎన్నికల ప్రవర్తన నియా వళి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాల్సి వస్తుం దని హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ 12బి కొరకు అవసరమైన శాఖలన్నింటిని వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. సెక్టరోల్ అధి కారులకు ఎన్నికల సామాగ్రిపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల కొరకు అన్ని శాఖలలోని ఒప్పంద ఉద్యోగులు, పంచాయితీ సెక్రటరీల వివరాలను పంపించాలని ఆదేశించారు. జిల్లాలోని 50 శాతం పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, మిగిలిన పోలింగ్ కేంద్రాలలో సిసి టివి, వీడియో రికార్డింగ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలను ఆర్వోలు ప్రత్యక్షంగా పరిశీలించాలని, సెక్టోరల్ అధికారులు కూడా పరిశీలించి నివేదికలను సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఎన్నికల కొరకు జిల్లాకు వచ్చే జనరల్ అబ్జర్వర్‌లు, వ్యయ పరిశీలకులు, పోలీస్ పరిశీలకుల కొరకు కావలసిన ఏర్పాట్లను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం వారిగా రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల కొరకు అవసరమయ్యే వాహనాలను ముందుగానే సమకూర్చుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా దివ్యాంగుల కొరకు 2 వీల్ చైర్లు, ఇద్దరు వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగరాదని, వారిపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని సూచించారు. 1950 కాల్ సెంటర్, వివిధ యాప్‌లలో వచ్చే సమస్యలను గురించి ప్రతిరోజు రిజిష్టర్లలో నమోదు చేయాలని సూచించారు. సిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ.. అనుమతి పొందిన వాహనాల ద్వారానే క్యాంపేయిన్ నిర్వహించేలా చూడాలని, ఎన్నికల ప్రవర్తన నియావళిపై అవగాహన కల్పించాలని, నామినేషన్‌ను వీడియో రికార్డింగ్ చేయాలని, బారికేడ్లను ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు కె.మహేశ్వర్, రాజు, ఏసీపీ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గాయత్రి దేవీ అలంకారంలో అమ్మవారు

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత ప్రతిష్టాపనతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

**చందుర్తి, ప్రభాతవార్త.**

దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారు రెండవ రోజు గాయత్రి దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అలాగే కచిరు వద్ద యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బండపల్లి గ్రామంలో యువకులు భవానీ దీక్షను చేపట్టారు. మండలంలోని మల్యాల, తిమ్మాపూర్, మర్రిగడ్డ, లింగంపేట, చందుర్తి, జోగాపూర్, నర్సింగాపూర్, రామన్నపేట, కట్టలింగంపేట తదితర గ్రామాల్లో దుర్గామాతలను ప్రతిష్టించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



# చొప్పదండి వార్త



## బ్రహ్మచారిణి రూపంలో భక్తులకు కనకదుర్గ అమ్మవారు దర్శనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి ఆవరణలో నిర్వహిస్తున్న సప్తమ దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం కనకదుర్గా అమ్మవారు బ్రహ్మచారిణి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.పార్థీవ లింగార్చన,బిల్వార్చన,రుద్రాభిషేకం, అమ్మవారికి ఫలార్చన వసంతోత్సవం అలంకరణ,వివిధ పండ్లలతో అభిషేకం జరిగాయి.అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.అమ్మవారిని వేలాదిగా భక్తులు దర్శనం చేసుకున్నారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించామని కనకదుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## సిఎం కెసిఆర్ చేతులమీదుగా భీ-ఫామ్ స్వీకరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా సోమవారం హైదరాబాద్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భీ-ఫామ్ స్వీకరించారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసమే 14 అంశాల బీఆర్ఎస్ మేనిఫెస్టో

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే 14 అంశాలతో కూడిన బీఆర్ఎస్ మేనిఫెస్టో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టడం జరిగిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వివి ప్రసాద్‌లు మాట్లాడుతూ భారత దేశంలోనే ఏ ప్రభుత్వం, ఏ పార్టీలు కూడా పేదల కోసం అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసిఆర్ విడుదల చేశారని అన్నారు

# సమస్యలు ఎక్కడికక్కడే ఉండగా టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మార్చడం రాజకీయమే

**– కాంగ్రెస్ అధిష్ఠానం తనకు మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు**

**– కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్రంలో సమస్యలు ఎక్కడికక్కడే ఉండగా టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మార్చడం రాజకీయమే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని హరిమల గార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులు, నియామకాలు, నీళ్ల కోసం తెలంగాణ తెచ్చుకున్నామని, అలాంటి తెలంగాణలో దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని, దళిత బంధు, బిసి బంధు ఇవ్వలేదని, కేజీ టూ పిజి విద్య అమలు పరచలేదని అన్నారు. రైతు రుణ మాఫీ చేయలేదని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్యాయం జరిగిన పట్టించుకోలేదని అన్నారు. డబుల్ బెడ్ రూం పేరిట ప్రజలను మోసం చేశారని, ఎవరికీ డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు పూర్తిగా పేద ప్రజల కోసమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన



అన్ని హామీలు నెరవేర్చుతామని, కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ మేనిఫెస్టో పూర్తిగా కాంగ్రెస్ పార్టీది కాపీ కొట్టారని అన్నారు. 10ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఎందుకు సిలిండర్‌కు 1200 రూపాయలు వసూలు చేశారని, అడ్డదారుల్లో అధికారంలోకి రావడానికి మాత్రమే ఈ విధంగా బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేశారని అన్నారు. గతంలో కెసిఆర్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఎందుకు అమలు పరచలేదని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఎందుకు చెల్లించలేదని, దీనిపై ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. వేములవాడలో మూడు నెలల ముందు వచ్చి వ్యక్తి కావాలా... 20 ఏళ్ల నుంచి గెలిచిన, ఓడిన మీ మధ్యలో ఉన్న మీ కష్ట సుఖాల్లో పాల్పంచుకున్న వ్యక్తి కావాలని వేములవాడ ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అర్బన్, రూరల్, చందుర్తి అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వకులా భరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, చింతపండు రామస్వామి, జడ్పిటిసి నాగం కుమార్, కాయతి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, అజీం, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, తూం మధు, కనికరపు రాకేష్, కొలకాని రాజు, మూల కిషోర్, గుర్రం తిరుపతి, సుగురి సుధాకర్, పిట్టల గంగాధర్, నాగుల రాము, నేరెళ్ల శ్రీధర్, లింగంపల్లి కిరణ్, నీలం గురవయ్య, వస్తాదు కృష్ణ, ఖమ్మం గణేష్ తదితరులున్నారు.

# ప్రధానోపాధ్యాయ పదోన్నతితో బాధ్యత పెరిగింది

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మండలం బాలరాజుపల్లి ఉన్నత పాఠశాలలో పని చేసి, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి ప్రధానోపాధ్యాయురాలుగా ఇటీవలే పదోన్నతి పొంది జగిత్యాలకు బదిలీ అయిన లోకిని విజయలక్ష్మిని బిసి ఉపాధ్యాయ సంఘం వేములవాడ శాఖ ఆధ్వర్యంలో వేములవాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విశిష్టతతో కూడిన పవిత్రమైనదని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో దక్కే గౌరవం, విలువ ఎనలేనిదని అన్నారు. విద్యార్థుల్లో సమగ్ర విజయం ఉపాధ్యాయుని ప్రతిభకు ప్రతిబింబమని, విద్యార్థులకు చదువు, సంస్కారాలను నేర్పించడంతోపాటు సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విక్కురి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పులి రాంగోపాల్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ హరి, జిల్లా బాధ్యులు ఈగ శ్రీనివాస్, వనపర్తి మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు లోకిని కిషన్ తదితరులున్నారు.

# ప్రచార హోరులో నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతోనే ప్రదాన రాజకీయ పార్టీల అభ్యర్థులలో అలజడి మొదలై వ్యూహాలు రచిస్తు ప్రచారానికి పదును పెడుతున్నారు. ఎన్నకల కమీషన్ గత సోమవారం 2023 అసెంబ్లీ ఎన్నికల షేడ్యూల్ విడుదల చేయడం , దీంతో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది. ప్రజా ప్రతినిదులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రతి విషయంలో పలు జగ్రత్తలు తీసుకుంలున్నారు. ఎన్నికల కమీషన్ అదేశాల మేరకు అధికారులు తనికిలు ముమ్మరం చేశారు.

అధికారులు, పోలీస్ సిబ్బంది జగిత్యాల జిల్లా నలుమూలల చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే ధర్మపురి మండలం రాయపట్నం వద్ద, అలాగే నిజామాబాద్ రోడ్డులో గల ఓబులాపూర్ లో ఇబ్రహింపట్నం, మల్లాపూర్ స్టేషన్, కొండగట్టు పరిదిలో జిల్లా బార్డర్ చెక్ పోస్టులను పోలీసులు ఏర్పటు చేశారు. ఎన్నికల కమీషన్ ప్రతి విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రావద్దని అనేక జాగ్రత్తలు తీసుకుంటుంది. ఫ్లయింగ్ స్కాడ్స్ తోపాటు, పోలీసులు అనుమానిత వ్యక్తులను, వాహనాలను, తనికీలు ఎక్కువగా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల పట్టణంలోని 48 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థి తాపర్తిజీ వన్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు సంజయ్ కుమార్ లు ఉదయం, సాయంత్రం ప్రచారాలు మొదలు పెట్టారు. జగిత్యాల నియోజక వర్గంలో జగిత్యాల రూల్, రాయికల్, భీర్‌పూర్, సారంగాపూర్ మండలాలు ఉన్నాయి. కాగా ఎన్నికల కమీషన్ నోటిపికేషన్ విడుదల చేయగానే జగిత్యాల నిమోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, అలాగే బిఆర్ఎస్ అభ్యార్థి వైద్యులు ఎం సంజయ్ కుమార్ ప్రచారాలు నిర్వహిస్తుండగా బిజెపి అభ్యర్థిని ఎంపిక చేయక పోవడంతో ఇంతవరకు ప్రచారం ప్రరంభించలేదు. కాంగ్రెస్ వార్డులలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టి అరు పథకాలను ప్రజలలో ఎక్కువగా ప్రచారాలు చేస్తున్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతిమని రాధిక జగిత్యాల పట్టణంలోని పలు వార్డులలో ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి వార్డులతో పాటు రాయికల్, సారంగాపూర్ మండలల్లో తీరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ద్వితీయ శ్రేని నాయకులు కొంత అసంతృప్తి గా ఉన్నప్పటికి వాటిని ఎమి పట్టించుకోకుండా ప్రచారం నిర్వహిస్తున్నాడు. రెండు పార్టీల మద్య తీవ్రంగానే ప్రచారాలు సాగిస్తున్నారు. ఇనెపథ్యంలో కొండగట్టు కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంది, ప్రియాంక గాంది. ఈ నెల 18 రావాల్సి ఉండగా మార్పులు జరిగాయి. ఈ నెల 18 మలుగులో బస్సు యాత్రను ప్రరంబిస్తున్నారు. ఈ జాతీయ నాకుల కాంగ్రెస్ బస్సు యాత్ర రాష్ట్రంలో రెండు పార్లమెంటు స్థానాలు, 3 అసెంబ్లి స్థానాలు కలుపుకోని ప్రచారం చేయనున్నారు. ఈ బస్సు

యాత్రలో రాహుగాంది, ప్రియాంక పాల్గొని ప్రచారం నిర్వహిస్తు ప్రసంగించ నున్నారు. కాగా సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్థులు జగిత్యాల, ధర్మపురి, కొరుట్ల వైద్యులు సంజయ్ కుమార్, కోప్పుల ఈశ్వర్, వైద్యులు సంజయ్ లకు సిఎం కెసిఆర్ 51 మంది అభ్యర్థులలో వీరి ముగ్గురికి భి పారాలు సోమవారం ఉదయం ఇంటివద్దనే ఇ ఇస్తానని ఇంక సంతకాలు కాలేదని సోమవారం సాయంత్రం మంత్రి కోప్పుల ఈశ్వర్, వైద్యులు సంజయ్ కుమార్, వైద్యుల సంజయ్‌లకు ముగ్గురికి బి ఫారాలు సిఎం కెసిఆర్ స్వయంగా అందజేశాడు. కాగా బిజెపి అభ్యర్థిని ప్రకటించక పోవడం ఎవరి ప్రకటిస్తారోనని అశావాహులు అత్రుతగా ఎదిరి సూస్తున్నారు. బిజెపి అభ్యర్థులను ప్రకటిస్తే మూడు పార్టీలు ప్రచారాలు హోరాహోరిగా సాగనున్నాయి

# వేములవాడ వార్త

## ఆర్మీ రాజుకు మరో అరుదైన గౌరవం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి పెరుక రాజుకు అరుదైన అవకాశం దక్కింది. భారత సైన్యంలో సైనికుడిగా చేరి అంచెలంచెలుగా ఎదగిరి ప్రస్తుతం ఆర్మీ అధికారి హోదాలో విధులు నిర్వహిస్తున్న మైగిఫ్ట్ రూపశిల్పి, ప్రముఖ కవి, రచయిత, అనువాదకుడుగా రాణిస్తున్నారు. రాజు తన ప్రతిభ జాతీయ స్థాయి పరీక్షలో ప్రావీణ్యత, పట్టుదల, నైపుణ్యం దానికి తోడు సేవా చతురత, అంకిత భావాన్ని గుర్తించిన భార రాష్ట్రపతి 1 ఏప్రిల్ 2019న ప్రెసిడెంట్ గెజిట్‌ను ప్రదానం చేశారు. ప్రస్తుతం పంజాబ్‌లో అధికారి హోదాలో విధులు నిర్వహిస్తున్న నవ భాషల అక్షర రక్షకుడు రాజు అనుభవం, క్రమశిక్షణ మరో తార అతని వరించింది. సోమవారం పంజాబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథులు, సీనియర్ అధికారులు రాజుకు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్మీ అధికారులు, జవానులు, మాజీ సైనికులు మైగిఫ్ట్ సంస్థ సభ్యులు రాజును అభినందించారు.

## బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు బ్రహ్మోచారిణి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని కుంకుమ పూజలు చేసుకున్నారు. సాయంత్రం నెమలి వాహనంపై అమ్మవారి పెద్దసేవ ఊరేగించారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తల నీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## నేడు ఎమ్మెల్సీ కవిత జగిత్యాలకు రాక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నా బతుకమ్మ సంబరాలలో భారతన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పాల్గొననున్నారు. జయినింగ్స్, కార్యకర్తలతో సమావేశం, పట్టణంలో కోన్ని కార్యక్రమాలలో పాల్గొన నున్నారు. ఈ బతుకమ్మ సంబరాలు జగిత్యాల పట్టణంలోని పాతబస్టాండ్ సమిపంలో గల వివేకానంద మిని స్డేడియంలో సాయంత్రం 5 గంటలు నిర్వహించనున్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి

## ఎంపిపి, నలుగురు ఎంపిటిసిలు, సర్పంచ్‌తో పాటుపలువురు చేరిక

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం కేంద్రంలో మంథని మండలంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి ఆపార్టీ ప్రజాప్రతినిధులు పెద్దషాక్ ఇచ్చారు. ఏకంగా ఎంపిపి, వైస్ ఎంపిపితో పాటు ముగ్గురు ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీని వీడిని కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీరితో పాటు పోతారం సర్ పంచ్ జాగిరి స్వప్న సదానందం ఇతర వార్డుసభ్యులు ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీలలో దళితబహుజన ప్రజాప్రతినిదులమైన తాము అనేక రకాలుగా అవమానాలకు గురైనామని ఇక ఏలాంటి అవమానాలను భరించలేక బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు ప్రకటించారు. అదేవిధంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శ్రీధర్‌బాబు గెలుపు కోసం కృషిచేస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మంథని ఎంపిపి కొండ శంకర్, వైస్ఎంపిపి స్వరూప్‌రెడ్డి, ఎక్లాస్‌పూర్ ఎంపిటిసి పెండ్లి ప్రభాకర్‌రెడ్డి, చిల్లపల్లి ఎంపిటిసి గుమ్మడి రాజయ్య, ఉప్పట్ల ఎంపిటిసి బడికెల లింగయ్య, పోతారం సర్పంచ్ జాగిరి స్వప్న సదానందం తదితరులకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను చూసి అదేవిధంగా 6 గ్యారెంటీ పథకాలను చూసి అధికార పార్టీ నుండి అనేక మంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వీరికి కాంగ్రెస్ పార్టీల గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆయన కళ్లు సజీవం

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన ఐలి ముత్తయ్య మరణించినప్పటికి ఆయన కళ్ల దానం చేసి సజీవంగా నిలిచారు. ఐలి ముత్తయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులు ఆయన కళ్లను సదాశయ ఫౌండేషన్‌కు దానం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ముత్తయ్య సంస్మరణ సభ కార్యక్రమాన్ని నిర్వహించి ముత్తయ్య కుటుంబసభ్యులకు సర్టిఫికేట్ అందించారు. ముత్తయ్య మరణించిన ఆయన కళ్లు మరో ఇద్దరికి చూపును అందిస్తుందన్నారు. ముత్తయ్య సతీమణి గతంలో మృతిచెందగా ఆమెకళ్లు కూడ కుటుంబసభ్యులు దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తయ్య దంపతులను అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 950మంది నేత్రదానాలు చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, సదాశయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పదవులు అనుభవించి పార్టీలు మారటం ఎంతవరకు సమంజసం

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలో జడ్పీచైర్మన్ పుట్ట మధు చొరవతో పదవులు అనుభవించి ఎన్నికల సమయంలో పార్టీలు మారటం ఎంతవరకు సమంజసమని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొండ రవిందర్ పేర్కొన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్‌గా గెలువలేని కొండ శంకర్‌ను ఎంపిపిగా చేసిన జడ్పీ చైర్మన్ పుట్ట మధును వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయిన ఘనత కొండ శంకర్‌కు దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపిపి, వైస్ఎంపిపి, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీలో చేరటాన్ని వారు ఖండించారు. నాయకులు లేకున్నా ప్రజలు జడ్పీ చైర్మన్ పుట్టమధుకు అండగా ఉన్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్‌లో పదవులు అనుభవించి పార్టీనే విమర్శించటం వారి విజ్ఞతకే చెల్లుతుందన్నారు. జడ్పీచైర్మన్ పుట్ట మదు గతంలో శంకర్‌ను దగ్గరకు తీయకుంటే ఆయన భవిష్యత్తు ఏమిటో ప్రజలందరికి తెలుసునన్నారు. పుట్ట మధుకు ప్రజల్లో వస్తున్న ఆదరణచూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ నాయకులను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సమావేశంల అధికార ప్రతినిధి మంథని లక్ష్మణ్, ఎఎంసి డైరక్టర్ వెల్పుల గట్టయ్య, యూత్ నాయకులు పొట్ల శ్రీకాంత్, బడికెల నది, కాసిపేట ప్రవీణ్, కాసిపేట సాంబయ్య, బర్ల సుధాకర్, కారంగుల సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అధ్యక్షుని చేతుల మీదుగా బిఫాం అందుకున్న పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



బిఆర్ఎస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా సోమవారం మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధుకర్ బిఫాం అందుకున్నారు. ప్రగతి భవన్‌లో బి ఫాంను అందించారు. గతనెలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి నేడు బిఫాం అందించారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ తనకు మూడోసారి బిఆర్ఎస్ పార్టీ బిఫాం అందించిన పార్టీ అధ్యక్షుడు కెసిఆర్,, వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జూలపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



టిపిసిసి ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కమాన్‌పూర్ కా ంగ్రెస్ నాయకులు సోమవారం మండలంలోని జూలపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు వారు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ యువ వికాస, చేయూత పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ కాం గ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెమినీగౌడ్, ఎంపిటిసి శంకరయ్య, జూలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బూస తిరుపతి, మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, గడ్డం బాపు, ముత్యం తిరుపతి,మదునయ్య, కుమార్, నాగరాజు, ముత్యం సతీష్, నిఖిల్, రవి, మారుతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఆడెపు రమేష్

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఆడెపు రమేష్‌ను జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఉత్తర్వులు జారీచేవారు. ఈమేరకు సోమవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామాక పత్రాన్ని ఆయన అందుకున్నారు.ఈ సందర్భంగా ఆడెపు రమేష్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కా ంగ్రెస్‌పార్టీని బలోపేతానికి కృషిచేస్తామని అదేవిధంగా రానున్న ఎన్నికల్లో శ్రీధర్‌బాబును అత్యధిక మోజార్టీలో విజయం సాధించే విధంగా పనిచేస్తామన్నారు. తనపైన నమ్మకంతో కీలకసమయంలో కీలక బాధ్యతలు అప్పగించిన డిసిసి అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌కు, సహకరించిన ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రజా ఆమోద యోగ్యమైన ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడంతోపాటు మహిళల సంక్షేమానికి పెద్దపీట వేయడాన్ని హర్షిస్తూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి భూమయ్య, జనగామ కవిత సరోజిని, నాయకులు రమ్య యాదవ్, సమ్మెట స్వప్న, ముద్దసాని సంధ్యారెడ్డి, పోయిల స్రవంతి, లక్ష్మీ తదితరులున్నారు.

# న్యూ ఇండియా పార్టీ అభ్యర్థిగా జనగామ తిరుపతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



న్యూ ఇండియా పార్టీ రాష్ట్ర కన్వీనర్‌గా జనగామ తిరుపతి పార్టీ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాలు చేస్తూ ప్రజా కష్టంలో భాగ్యం పంచుకుంటూ ప్రజల మనిషిగా ఎంతో శ్రమ పడుతూ ముందుకు వెళ్తున్నారని, వారి నాయకత్వం ప్రజలపై ఉన్న ప్రేమను, అలాగే పార్టీ సిద్ధాంతాలపై ఉన్న అవగాహనను వాటిని ప్రజల్లో తీసుక వెళ్లగలడన్న నమ్మకం ఎన్నో ప్రత్యేకతలు కలిగిన జనగామ తిరుపతిని పెద్దపల్లి న్యూ ఇండియా పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జనగామ తిరుపతిని మీ బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించాలని పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా పార్టీ నాయకులు కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ కల రాజు పటేల్, ఉపాధ్యక్షులు వేముల అశోక్, కేంద్ర నాయకుడు నీరటి శంకర్, రాష్ట్ర కార్యదర్శి చాణక్య పాల్గొన్నారు.

# గోదావరిఖని పట్టణంలో భారీ బైక్ ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సోమవారం సాయంత్రం తన నివాసం గౌతమీనగర్ నుంచి మోటార్ సైకిల్ (బైక్) ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గౌతమీనగర్ నుంచి ప్రారంభమై, అబ్దుల్ కలాం, అడ్డగుంటపల్లి, రమేష్ నగర్, తిలక్ నగర్, జవహార్ నగర్, ఎల్‌బినగర్, మేదరబస్తీ, లక్ష్మీనగర్, కల్యాణ్ నగర్, మార్కండేయకాలనీల మీదుగా ఈ ర్యాలీ తిరిగింది. దాదాపుగా పట్టణంలో ఈ ర్యాలీ ప్రచారం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో సోమారపు సత్యనారాయణ, ఆయన సన్నిహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. సోమారపు సత్యనారాయణ ర్యాలీ పట్టణంలో చర్చనీయాంశంగా తయారైంది.



## గుణ సుందరి కథ సినిమాను ఆదరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రాంత యాసలో, తెలంగాణ భాషలో మన గోదావరిఖని బిడ్డ ఓం ప్రకాష్ మార్త దర్శకత్వంలో నిర్మించబడిన గుణ సుందరి కథ చిత్రంను మన రామగుండం పారిశ్రామిక ప్రాంత పేక్షకులు ఆదరించాలని రామగుండం కార్పొరేటర్స్ ఫోరం అధ్యక్షులు కన్నూరి సతీష్ కుమార్ అన్నారు. స్థానిక శ్రీనివాస థియేటర్‌లో సోమవారం బిఆర్ఎస్ నాయకులతో, స్థానిక మిత్రులతో కలిసి గుణ సుందరి కథ సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఓం ప్రకాష్‌ను, ఇందులో నటించిన స్థానిక నటీనటులు కొలిపాక వీరాసా ్వమి, మండ రమేష్, ఉమ, స్వప్నలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్స్ ఫోరం నాయకులు నీల పద్మ గణేష్, కాల్వ శ్రీనివాస్, దాతు శ్రీనివాస్, స్థానిక సీనియర్ నాయకులు కోట రవి గౌడ్, చల్లా రవీందర్ రెడ్డి, మండలి సత్యనారాయణ తదితరులున్నారు.

## శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు


మంథని - ప్రభాతవార్త



మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు కూర కోటేష్, మంథని మల్లేష్, రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన శంకేసి రాయమల్లు సోమవారం రాత్రి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే గా శ్రీధర్‌బాబు అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే విధంగా తాము కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డే మరియు సద్దుల బతుకమ్మ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

రామగిరి-ప్రభాతవార్త



సద్దుల బతుకమ్మ మరియు ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని జీఎం ఆర్జీ3 సుధాకర్ రావు అన్నారు.సామవారం సంబంధిత అధి కారులతో జిఎం కార్యాలయం నందు జరిగిన సద్దుల బతుకమ్మ మరియు ఫ్యామిలీ డే వేడుకల నిర్వాహణపై,ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించి ఈ నెల 22న స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహిస్తున్న వేడుకల కోసం కావలసిన సౌకర్యాలను.ఏర్పాట్లను చేయాలని అదికారులకు సూచించారు.

## మహిళకు పుస్తెల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ పంచాయతీ పరిధి సర్వారం గ్రామానికి చెందిన సజ్జనపు మమత అనే మహిళకు గ్రామస్తులు 48వేల రూపాయల విలువజేసే పుస్తెలను సోమవారం అందజేశారు. కాగా గత నెల 28న బేగంపేటకు చెందిన బొంతల రాజ్‌కుమార్ అనే దొంగ మమత మెడలోని పుస్తెల తాడు దొంగిలించి, పారిపోతున్న క్రమంలో చెరువులో పడి మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మమత మెడలో నుంచి దొంగిలించిన పుస్తెల తాడు కూడా లభ్యం కాలేదు. ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామస్తులు అందరూ కలిసి సేకరించిన డబ్బులు 48వేల రూపాయలతో పుస్తెలు చేయించి అందించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురిని పట్టుకున్న పోలీసులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురిని పెద్దపల్లి పోలీసులు సోమవారం పట్టుకున్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రైలు మార్గం ద్వారా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, సిబ్బందితో కలిసి పెద్దపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా రెండు కిలోల డ్రై గంజాయి లభించింది. దీని విలువ సుమారు 50వేల రూపాయలుంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న పెద్దపల్లికి చెందిన ఎంఎ.ఇంతియాజ్ అలీ, ఎండి.గౌస్ ఖాన్, బండి సాయి చరణ్, ఆకుల మిత్ర చైతన్యలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. తదుపరి విచారణ కోసం వీరిని పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ మహేందర్, కానిస్టేబుల్ శరత్‌లను ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ అనిల్ అభినందించారు.

## వాహనాల తనిఖీలో ఆరు లక్షలు పట్టివేత

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద మంథని సీఐ జి.సతీష్ ఆద్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎన్నికల కోడ్ ప్రకారం ఎటువంటి ఆధారాలు లేకుండా పెద్దపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర తన వాహనంలో ఆరు లక్షల రూపాయల నగదు సరైన ధ్రువ పత్రాలు లేకుండా తీసుకోని పోవుచుండగా వాటిని జప్తు చేయడం జరిగిందని రామగిరి ఎస్సై రవి ప్రసాద్ తెలిపారు.తర్వాత అట్టి రూపాయలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపడం జరిగిందన్నారు.ఎన్నికల నియామవళి ఉల్లంఘించిన వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రిటైర్డు కార్మికులతో సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రిటైర్డు కార్మికులతో కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ 17వ డివిజన్ అధ్యక్షులు కిషన్ నాయక్, ఇన్‌ఛార్జి అనుము రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ సోమవారం సమావేశం నిర్వహించారు. ముందుగా డివిజన్‌లోని ఇంటింటికి తిరుగుతూ సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ముందుగా డివిజన్‌లోని దుర్గాదేవి మండపంలో మంథనిలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు, రామగుండంలో ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘన విజయం సాధించాలని పూజలు నిర్వహించారు. అనంతరం రిటైర్డు కార్మికులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి తిరుపతి, ఊదరి నరేష్, మహేష్, మెతుకు అవినాష్, అనిత, సమ్మయ్య, శంకర్, కిరణ్, సంతోష్ తదితరులున్నారు.

## బతుకమ్మ సంబురాలు, ఫ్యామిలీ డే ఘనంగా నిర్వహించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో బతుకమ్మ సంబురాలు, ఫ్యామిలీ డే ఘనంగా నిర్వహించాలని ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ అధి కారులకు సూచించారు. సోమ వారం జిఎం కార్యాలయంలో అధికారులపై వేడుకల నిర్వహణపై జిఎం ఎల్వి.సూర్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో ఈ నెల 20 శుక్రవారం సాయంత్రం 6గంటలకు సిఇఆర్ క్లబ్ యైటింక్లయిన్‌కాలనీలో బతుకమ్మ సంబురాలు, ఫ్యామిలీ డే నిర్వహించనున్నట్లు జిఎం తెలిపారు. కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్ పాల్గొన్నారు.

## సిసిఇ ప్యాట్రన్‌పై ఒక రోజు శిక్షణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




ఎస్ఎంఎస్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతి విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు సిసిఇ ప్యాట్రన్‌పై ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి రామగుండం ఎంఇఓ సంపత్ రావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మంచి మార్కులు సాధించడానికి ప్రతీ ఒక్క ఉపాధ్యాయునికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్స్ నంది శ్రీనివాస్, ఓమర్ అలీ, ముకుందం, దేవదాస్, నోయల్ జోసెఫ్, ఓద్ల్ కుమార్, కిరణ్ కుమార శిక్షణ ఇవ్వగా, ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్స్ యాదగిరి గౌడ్, సిద్ధయ్య, కేశవ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఓదెలు యాదవ్, ఉమా మహేశ్వర్, రవి, రవీందర్ రావు తదితరులున్నారు.

## చేప పిల్లల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి, ముత్తారం, కేశనపల్లి, ద రి యాపూర్, అడవీ శ్రీరాంపూర్, ఓడేడు, లక్కారం, మైదబండ, ఖమ్మంపల్లి గ్రామాల మత్స్య కారులకు సోమవారం చేప పిల్లలను పంపిణీ చేశారు. మత్స్య శాఖ నుంచి మంజూరైన 5,33,130 చేప పిల్లలను మత్స్య శాఖ జిల్లా అధికారి భాస్కర్ ఆదేశాల మేరకు మత్స్య శాఖఫీల్డ్ ఆఫీసర్ రాజ్‌కుమార్ ముదిరాజ్ సొసైటీలకు అందజేశారు.

# పదవి నాదే అయిన మీరు పెట్టిన బిక్షే

- మరోసారి ఆశీర్వదిస్తే మరింత గొప్పగా పనిచేస్తా
- ఈనెల 18వ తేదీన ప్రజా ఆశీర్వాద సభ, ముఖ్యఅతిథిగా రానున్న కేటీఆర్
- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గ చరిత్రలో ఒకసారి గెలిచిన వ్యక్తి మరోసారి గెలవలేదని, నన్ను నమ్మి మూడు సార్లు గెలిపించారని, ఈ పదవి నాదే అయిన మీరు పెట్టిన బిక్షేనని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత గొప్పగా పనిచేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో కరీంనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంక్షేమ ఫలాలు భవిష్యత్ తరాలకు అందాలంటే మరోసారి ముఖ్యమంత్రి చేతులను బలోపేతం చేయాలని, కేసీఆర్‌లేని తెలంగాణ ఊహించుకోలేమని అన్నారు. మనం తప్పు చేస్తే భవిష్యత్ తరాలు అంధకారం అవుతాయని అన్నారు. పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టి మన సంపద దోచుకెళ్లాలని చూస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పదేళ్ల కేసీఆర్ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా





ఉన్నారని, మరోసారి కేసీఆర్ పాలన కోసం సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ 90కు పైగా సీట్లు సాధించి అధికారంలోకి రానున్నమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం హామీలకే పరిమితం అని, కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. 45 రోజులు నా కోసం పనిచేస్తే 5 ఏళ్లు మీ కోసం పనిచేస్తానని ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. పదవులు ఎన్ని వచ్చిన తను మారే వ్యక్తిని కాదని, పార్టీ కార్యకర్తలే మా బలం, మా ధైర్యం అని అన్నారు. నాలుగోసారి ప్రజల ఆశీర్వాదం కోసం ఈనెల 18వ తేదీన ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పార్టీ మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాయకులు వాసాల రమేష్, పిట్టల రవీందర్, జమీల్, సాబీర్ పాషా, గంగుల ప్రదీప్, నేతికుంట హరీష్, గంగాధర చందు, కుల్దీప్, శౌకద్ అలీ, నవాజ్, వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి పోలీసు అమరవీరుల
# సంస్మరణ కార్యక్రమాలు

- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతీ సంవత్సరం పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ తెలిపారు. ఓపెన్ హౌస్ నిర్వహించి, పోలీసు విధులు, త్యాగాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణలో పోలీసు సేవలు మొదలైన విషయాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని, ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని, వ్యాస రచన పోటీలు మూడు భాషల్లో, రెండు కేటగిరిలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 24న వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలునిర్వహించడం జరుగుతుందని, షార్ట్ ఫిలీమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చిత్రీకరించిన ఫోటోలు, వీడియోలు ఈ నెల 25న స్పెషల్ బ్రాంచి ఎస్ఐబి కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఈ నెల 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణలో ఘనంగా నివాళి అర్పిస్తూ, స్మృతి పరేడ్ పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## ఈనెల 27 వరకు తాత్కాలిక
## బాణసంచా దుకాణాల దరఖాస్తుల గడువు

- పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటు కోసం వ్యాపారులు ఈనెల 27వ తేదీలోగా పోలీస్ కమీషనరేట్ ఆఫీస్ నందు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తిస్థాయిలో నియమ నిబంధనలు, రక్షణ చర్యలు చేపట్టిన వారికే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు వివిధ ప్రభుత్వ శాఖల నిరభ్యంతర పత్రాలు పొందిన తర్వాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అనంతరం ఆ ప్రాంతంలోని భద్రత చర్యలు పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు చేసుకునే వ్యాపారులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, రూ.500 చలాన్‌ను జతచేస్తూ ఐదు సెట్స్‌ల జిరాక్స్‌లను పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు అందజేయాలని సూచించారు. ఈనెల 27వ తేదీ తర్వాత అందజేసే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతాల్లో కాకుండా ప్రజలు నివసించే ప్రాంతాలు, వివిధ దుకాణాల వద్ద, ఇతర ప్రదేశాలలో చట్టాన్ని అతిక్రమించి బాణసంచా విక్రయాలకు పాల్పడితే ప్రజల రక్షణకు భంగం వాటిల్లే అవకాశం ఉన్నందున అట్టి వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరించడమే కాకుండా, వారిని నేరస్థులుగా పరిగణించి వారిపై చట్ట ప్రకారం తగు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# క్రీడా స్ఫూర్తిని విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలి

- విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- నర్మాల గురుకుల పాఠశాలలో ఘనంగా ముగిసిన తొమ్మిదవ జోనల్ క్రీడా వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** విద్యతో పాటు విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యాలకు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 9వ జోనల్ క్రీడా ముగింపు వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాలుగు రోజులుగా గురుకులాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ఎంపికయిన వారికి జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. జోనల్ పరిధిలోని 13 పాఠశాలలకు చెందిన 1105 మంది విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొని జోనల్ మీటిలో భాగస్వాములయ్యారు. కబడ్డీ, కోకో, వాలిబాల్, అథ్లెటిక్స్ వంటి పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అండర్-19, అండర్-17 విభాగాలలో విజేతలకు కలెక్టర్ మెడల్స్ బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియచేస్తూ, విద్యతో పాటు క్రీడలు మానసిక



ఉల్లాసానికి తోడ్పడుతాయని విద్యార్థినిలు క్రీడా స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గురుకులాల ఉప కార్యదర్శి శ్రీనివాస్, ఆర్‌సీఓ మేరి ఏసుపాదం, డీసీఓ జాక్విలిన్, ప్రిన్సిపాల్ నిర్మలతో పాటు అధ్యాపక బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలపై ప్రజలకు వివరించాలి

- కార్యకర్తల ఇండ్లలో జరిగే శుభకార్యాలకు తక్కువ ఖర్చుకే హాల్ ఇవ్వాలి
- పార్టీ కార్యాలయానికి జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు వచ్చిపోవాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు
- సిరిసిల్లలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కేశవరావు

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** పార్టీ కార్యకర్తల ఇండ్లలో జరిగే శుభ కార్యాలకు అతి తక్కువ ఖర్చుకే హాల్ ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి కెటిఆర్‌తో కలిసి బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ అనాథలు వివాహాలు చేసుకుంటే దగ్గరుండి జరిపించాలని, కులాంతర వివాహాలను ప్రొత్సహించాలన్నారు. సామాజిక స్పృహ ఉన్న పార్టీలు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు సిరిసిల్లకు వచ్చినా



కార్యాలయానికి తప్పని సరిగా రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణను కెసిఆర్ ఒక తండ్రిలాగా కాపాడుతారని ప్రజలు ఓట్లు వేస్తున్నారు..చాల మంది కెసిఆర్‌ను తిడితే ఓట్లు పడుతాయని అనుకుంటున్నారు..కెసిఆర్ ప్రేమించినట్టు తెలంగాణను ప్రేమిస్తే...తెలంగాణ కోసం ఎక్కువ ఆలోచిస్తేనే ఓట్లు పడుతాయన్నారు. గులాబీ జెండా అంటేనే పేదల జెండాఅని నాలుగు కోట్ల మందిని ఒక్కటి చేసినా జెండా అన్నారు. మన బాస్‌లు తెలంగాణ గల్లీల్లో ఉన్నారని ఆ ప్రజలే మన తలరాతను రాస్తారని వారికి ఎంత దగ్గరగా ఉంటే అంత మంచిదన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను కెసిఆర్ ప్రకటించిన తరువాత కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎక్కడిక్కడ దుప్పట్లు కప్పుకుని ఇండ్లలో పడుకున్నారని భయటకు రావడానికి మొఖం లేదని ఆరోపించారు. 58 ఏండ్లు అధికారంలో ఉన్నపుడు ప్రజల గురించి ఆలోచించలేదని కెసిఆర్ రైతుబంధు, రైతుభీమా పథకాలు పెట్టారని దానిని కొద్దిగా మార్చి పెట్టి కాంగ్రెస్ కాపీ కొట్టిందని విమర్శించారు. టిఆర్ఎస్ గత రెండు సార్లు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకటి, రెండు తప్ప అన్ని అమలు చేసిందని కెటిఆర్ తెలిపారు. రైతులకు రుణమాఫీ ఇప్పటి వరకు 13 వేల కోట్లు అయ్యాయని మిగతావి కూడ త్వరలో కానున్నట్లు ఆయన తెలిపారు. ఆసరా పింఛన్‌ను దశల వారిగా 5 వేల రూపాయలు చేస్తామని తెలిపారు. తాను పట్టుబట్టి చెప్పిన పథకం కెసిఆర్ భీమా అని ఈ పథకంలో రాష్ట్రంలోని 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు ఎల్ఐసి ప్రీమియంను చెల్లించనున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని అందిస్తామని, బడులల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు మధ్యాహ్న బోజనాన్ని కూడ పెడుతున్నామని తెలిపారు. సిలిండర్‌ను చూసి



మనసులో మొడిని తలుచుకుని గట్టిగా బిజెపికి డిపాజిట్ రాకుండ చేయాలని పిలుపునిచ్చారు. మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో సిలిండర్ దరలు పెరిగితే మోడి తిట్టి ఓటు వేయమన్నదని గుర్తు చేశారు. సౌభాగ్య లక్ష్మి పథకంలో అర్హులైన మహిళలకు 3 వేల రూపాయలు ఇవ్వనున్నామని, కెసిఆర్ ఆరోగ్య రక్ష పథకంలో అన్ని పరీక్షలతో 15 లక్షల వరకు ప్రభుత్వం వచ్చిన తరువాత వైద్యానికి కేటాయించనున్నట్లు తెలిపారు. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు నాయకులు, కార్యకర్తలు వివరించాలని కోరారు. 45 రోజులపాటు మీరు పని చేస్తే ఐదు సంవత్సరాల పాటు మీకోసం పని చేస్తామని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ రమణ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతుబంధు సమితి చైర్మన్ గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, రామతీర్థపు మాదవి, వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణిలు తదితరులు పాల్గొన్నారు.